# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

వెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 02 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 29/ పేజీలు : 8 / వెల : రూ.5/-




'మండే' ఆంధ్రా..



## ఖనిజ అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం..!!

**సీఎం రేవంత్ ఆదేశాలు**

- కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలం
- ప్రభుత్వానికి ఆదాయం పెంచగలం
- ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలి

ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. గనుల శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు.

ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. గనుల శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు

..2వ పేజీలో



## మంత్రాలయం రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న నారా లోకేశ్

**మంత్రాలయం రాఘవేంద్రస్వామిని ఏపీ మంత్రి నారా లోకేశ్ దర్శించుకున్నారు.**

మంత్రాలయం రాఘవేంద్రస్వామిని ఏపీ మంత్రి నారా లోకేశ్ దర్శించుకున్నారు. పాదుకాభిషేకం, గురువైభవోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మంత్రిగా లోకేశ్ చేస్తున్న విశేష సేవలకు గానూ గురువైభవోత్సవ పురస్కారాన్ని మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు అందించారు. ఈ సందర్భంగా మంత్రిని ఆయన సన్మానించారు



## 'మండే' ఆంధ్రా..

**బాంబ్ పేల్చిన వాతావరణ శాఖ..**

**జాగ్రత్తలు అవసరం**

మార్చి నుంచే సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో మరింత ప్రభావం ఉండనుంది. మార్చి నుంచి మే వరకు శ్రీసత్యసాయి, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందట.

..2లో..


# ఇదే అభివృద్ధి బడ్జెట్ అంటోన్న... కూటమి ప్రభుత్వం..!!

## అద్భుత బడ్జెట్ ప్రవేశపెట్టామంది కూటమి ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్‌కు బాటలు వేస్తూ 3.22లక్షల కోట్లతో అద్భుత బడ్జెట్ ప్రవేశపెట్టామంది కూటమి ప్రభుత్వం. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేశామంది. అయితే బడ్జెట్‌పై వైసీపీ విమర్శలు గుప్పించింది. ఆత్మస్తుతి, పరనింద తప్ప బడ్జెట్ అంతగొప్పగా లేదంటూ సెటైర్లు వేసింది. దీంతో ఏపీ రాజకీయాలు మరోసారి హీటెక్కాయి..

- సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేశామంది..
- బడ్జెట్‌పై వైసీపీ విమర్శలు గుప్పించింది..
- ఆత్మస్తుతి, పరనింద తప్ప బడ్జెట్ అంతగొప్పగా లేదంటూ సెటైర్లు వేసింది
- ఏపీ రాజకీయాలు మరోసారి హీటెక్కాయి..
- బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు
- రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు..
- మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు
- రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు..
- ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు
- అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు
- ఏపీ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.6,705 కోట్లు
- రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుంది
- అప్పు తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలింది

2లో




ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టారు. రూ.3.22 లక్షల కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, ఏపీ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.6,705 కోట్లు కేటాయించారు.

## ఏసీ గదుల్లో కూర్చుంటే... ప్రజల కష్టాలు తెలియవు

- క్షేత్రస్థాయిలో తిరిగితేనే అధికారులకు ప్రజల బాధలు తెలుస్తాయి
- గత ఐదేళ్ల పాటు జనం ఎన్నో బాధలు పడ్డారు..
- గత ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసం సృష్టించింది
- ఆ దారుణాలను ప్రజలు వెంటనే తెలుసుకుని కూటమి ప్రభుత్వాన్ని తీసుకొచ్చారు
- ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రజల ముఖాల్లో ఆనందం కన్పిస్తోంది
- మేం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నాం
- ప్రతినెలా ఒకటోతేదీనే ఇంటికెళ్లి పింఛన్లు ఇస్తున్నాం
- రాష్ట్రంలో 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం..
- దివ్యాంగుల పింఛన్లను రూ.6వేలకు పెంచాం
- కిడ్నీ, తలసీమియా రోగులకు రూ.10వేలు ఇస్తున్నాం
- తీవ్ర వ్యాధులతో కదల్లేని వారికి రూ.15వేలు ఇస్తున్నాం
- పింఛన్ల కోసం ఏటా రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- ప్రజలు మెచ్చుకునేలా మెరుగైన పాలన..
- సంపద ఎలా సృష్టించాలి అనేదానిపై నిత్యం ఆలోచిస్తున్నాం
- మేం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే 12.9 శాతం వృద్ధిరేటు సాధించాం
- కేంద్రంతో కలిసి చేసే పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాం
- మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తున్నాం
- మరో 2 నెలల్లో రోడ్లపై గుంతలు పూడ్చడం పూర్తవుతుంది
- రద్దీ ప్రాంతాల్లో నాలుగు వరుసల్లో కొత్త రోడ్లు వేస్తున్నాం
- అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం..పోలవరం నిర్మాణాన్ని వేగవంతం చేశాం..
- ఆర్థిక సాయం చేసే వీలుంటేనే హామీ ఇస్తాం.. జూన్‌లోగా డీఎస్సీ భర్తీ ప్రక్రియ పూర్తిచేస్తాం
- అవసరమైన చోట్ల అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం
- 'తల్లికి వందనం' పేరుతో ఒక్కొక్కరికీ రూ.15వేలు అందజేస్తాం
- ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ అందిస్తాం
- త్వరలోనే రైతులకు, మత్స్యకారులకు రూ.20వేల ఆర్థిక సాయం అందజేస్తాం
- పార్టీ కోసం త్యాగాలు చేసిన వారిని గుర్తుంచుకుంటాం: చంద్రబాబు

**చిత్తూరు:** ఏసీ గదుల్లో కూర్చుంటే



పేదల సమస్యలు, కష్టాలు తెలియవని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. క్షేత్రస్థాయిలో తిరిగితేనే అధికారులకు ప్రజల బాధలు తెలుస్తాయన్నారు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు పర్యటనలో భాగంగా అక్కడ నిర్వహించిన ప్రజావేదిక సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా గత వైకాపా పాలనలో విమర్శలు గుప్పించారు. "గత ఐదేళ్ల పాటు జనం ఎన్నో బాధలు పడ్డారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసం సృష్టించింది. ఆ దారుణాలను ప్రజలు వెంటనే తెలుసుకుని కూటమి ప్రభుత్వాన్ని తీసుకొచ్చారు" అని తెలిపారు. "ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రజల ముఖాల్లో ఆనందం కన్పిస్తోంది. మేం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నాం. ప్రతినెలా ఒకటోతేదీనే ఇంటికెళ్లి పింఛన్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. దివ్యాంగుల పింఛన్లను రూ.6వేలకు పెంచాం. కిడ్నీ, తలసీమియా రోగులకు రూ.10వేలు ఇస్తున్నాం. తీవ్ర వ్యాధులతో కదల్లేని వారికి రూ.15వేలు ఇస్తున్నాం. పింఛన్ల కోసం ఏటా రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం.

**ప్రజలు మెచ్చుకునేలా మెరుగైన పాలన...** సంపద ఎలా సృష్టించాలి అనేదానిపై నిత్యం ఆలోచిస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే 12.9 శాతం వృద్ధిరేటు సాధించాం. కేంద్రంతో కలిసి చేసే పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తున్నాం. నాగరిక ప్రపంచంలో పారిశుద్ధ్యం చాలా అవసరం. మరో 2 నెలల్లో రోడ్లపై గుంతలు పూడ్చడం పూర్తవుతుంది. రద్దీ ప్రాంతాల్లో నాలుగు వరుసల్లో కొత్త రోడ్లు

2లో



## జీడీ నెల్లూరులో సీఎం చంద్రబాబు పర్యటన.. స్వయంగా పింఛన్ల పంపిణీ

**స్థానికులను పలకరించి పలువురితో సెల్ఫీలు దిగారు**

- ఆ ఇంట్లో ఉన్న ఇద్దరు ఆడపిల్లలకు రూ.2 లక్షల చొప్పున ఎఫ్‌డీ చేయాలి
- వారిని సంక్షేమ పాఠశాలలో చదివించాలని అధికారులను ఆదేశం
- సదరు మహిళ కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలి

**జీడీ నెల్లూరు:** చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన కొనసాగుతోంది. జీడీ నెల్లూరులో సీఎం స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానికులను పలకరించి పలువురితో సెల్ఫీలు దిగారు. దీనిలో భాగంగా ఓ మహిళకు పింఛను అందించిన సీఎం.. ఆమె కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆ ఇంట్లో ఉన్న ఇద్దరు ఆడపిల్లలకు రూ.2 లక్షల చొప్పున ఎఫ్‌డీ చేయాలని, వారిని సంక్షేమ పాఠశాలలో చదివించాలని అధికారులను ఆదేశించారు. సదరు మహిళ కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు చెప్పారు.

# ఇదే అభివృద్ధి బడ్జెట్ అంటోన్న కూటమి ప్రభుత్వం..!!



**(మొదటిపేజి తరువాయి)** రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని.. అప్పు తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలిందని అన్నారు. బడ్జెట్ ప్రసంగంలో నెగటివిటీ ఎందుకని ఏడాది గడచినా ఇంకా గత ప్రభుత్వ ప్రస్తావన ఎందుకని వైసీపీ ప్రశ్నించింది. సూపర్ సిక్స్ హామీలు నమ్మి ప్రజలు కూటమి పార్టీలకు ఓటేస్తే ఇప్పటి వరకు అందింది అర్ధ దీపమేనని.. సంపదసృష్టి అద్భుతంగా చేస్తున్నామన్న సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలకు తగిన కేటాయింపులు ఎందుకు చేయలేదని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రశ్నించారు. బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేకుండా నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు సరిపడా నిధులు కేటాయించలేదని, బడ్జెట్‌తో ఏ వర్గానికీ న్యాయం జరగదని అన్నారు వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ. బడ్జెట్‌లో సంక్షేమం అభివృద్ధికి సమప్రాధాన్యం ఇచ్చామని కూటమి ప్రభుత్వం చెబుతుంటే ఎన్నికల హామీలకు నిధులు కేటాయింపులు చేయకుండా ప్రజలను మోసం చేశారని వైసీపీ విమర్శలకు దిగింది.

## ఖనిజ అక్రమ తవ్వకాలపై
# ఉక్కుపాదం..!!


**(మొదటిపేజి తరువాయి)** వివిధ శాఖల ఆధ్వర్యంలో చేప్టటే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందన్నారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో చికిత్సకు ఆధార్
# ఖచ్చితంగా అవసరమా..?

### తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..

**ఆధార్ కేవలం స్థానికతను నిర్ధారించేందుకు మాత్రమే ప్రామాణికంగా తీసుకున్నామని వైద్య సేవలకు ఆధార్ కార్డు కచ్చితంగా కాదని తెలిపింది. ఆరోగ్యశ్రీ పథకం లో ఉచిత వైద్య సేవలు అందించటానికి మిగతా ఆసుపత్రులు ఆధార్ ను ప్రామాణికంగా తీసుకుంటున్నాయని అందులో భాగంగా ఫార్మాలిటీగా ఆధార్ స్థానికత నిర్ధారించడానికి అడుగుతున్నారు. తప్ప నిజానికి ప్రభుత్వాసుపత్రిలో వైద్య చికిత్సలకు ఆధార్ అవసరం**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందాలి అంటే ఆధార్ కార్డ్ తప్పనిసరిగా అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు శుక్రవారం(ఫిబ్రవరి28) నాడు



తెలిపింది. ఆధార్ కేవలం స్థానికతను నిర్ధారించేందుకు మాత్రమే ప్రామాణికంగా తీసుకున్నామని వైద్య సేవలకు ఆధార్ కార్డు కచ్చితంగా కాదని తెలిపింది. ఆరోగ్యశ్రీ పథకం లో ఉచిత వైద్య సేవలు అందించటానికి మిగతా ఆసుపత్రులు ఆధార్ ను ప్రామాణికంగా తీసుకుంటున్నాయని అందులో భాగంగా ఫార్మాలిటీగా ఆధార్ స్థానికత నిర్ధారించడానికి అడుగుతున్నారు. తప్ప నిజానికి ప్రభుత్వాసుపత్రిలో వైద్య చికిత్సలకు ఆధార్ అవసరం లేదని ప్రభుత్వం తేల్చి తెలిపింది.

నిమ్స్ వంటి ఆసుపత్రిలో నామమాత్రపు రుసుముతో ట్రీట్మెంట్ అందిస్తుంటారు ఆరోగ్యశ్రీ పథకం వర్తించటానికి స్థానికతను నిర్ధారించడానికి అక్కడ ఆధార్ అడుగుతున్నారు అని తెలిపింది. ఆధార్ లేకపోవడంతో స్థానికేతరులకు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొందుతున్నందు వల్ల స్థానికులకు అవకాశం తగ్గే పరిస్థితి ఉండటంతో ఆధార్ ను కేవలం స్థానికతమ నిర్ధారించేందుకు మాత్రమే ఉపయోగిస్తున్నామని ఆధార్ లేనంత మాత్రాన ట్రీట్మెంట్ జరుగుతుందో లేదో అనడంలో వాస్తవం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. హైదరాబాద్ కి చెందిన అబ్బాయి శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ ఆస్పత్రి వైద్య సేవలకు ఆధార్ తప్పనిసరి అవసరమా అంటూ ప్రజా ప్రయోజనం వేయడంతో కోర్టు దినిపై విచారణ చేపట్టింది. అయితే గ్రామీణ ప్రమీల అని మహిళకు ఆధార్ లేనందువల్ల ఆస్పత్రిలో చేయాల్సిన వైద్య సేవలు నిరాకరించారని సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై స్పందిస్తూ ప్రమీలతో పాటు మరో వంద మందికి ఆధార్ లేకున్నా వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం తరపు వాదనలో వినిపించింది. ఉత్తమ వ్యవహారాన్ని పరిశీలించిన ధర్మాసనం అంశంపై ఎటువంటి ఎంక్వయిరీ అవసరం లేదని కేస్ ను క్లోజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## టీడీపీ కార్యకర్తలకు...
# ఆ మాటిస్తున్నా..

### సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**రాబోయే రోజుల్లో కార్యకర్తలను ఇప్పటికప్పుడు కలుస్తుంటానని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. గత 9 మాసాలుగా కార్యకర్తలతో కలిసి మాట్లాడలేకపోయినట్లు అంగీకరించారు. ఇక ఈ గ్యాప్ రాకుండా చూస్తానని కార్యకర్తలకు మాట ఇస్తున్నట్లు చెప్పారు. చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరులో పర్యటించిన చంద్రబాబు నాయుడు.. అక్కడ పింఛన్లు పంపిణీ చేశారు.**

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. అక్కడ జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.




లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన చంద్రబాబు నాయుడు.. వారికి నేరుగా పెన్షన్లు అందజేశారు. అనంతరం జరిగిన టీడీపీ పార్టీ నేతలు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు అయిన తరువాత, పార్టీ కోసం రక్తం చిందించిన టీడీపీ కార్యకర్తల కోసం, కూర్చుని మాట్లాడుకోలేక పోయామని అంగీకరించారు. పార్టీ కార్యకర్తలతో తాను మాట్లాడి 9 నెలలు అయ్యిందన్నారు. అందుకే ఇప్పుడు మిమ్మల్ని కలవటానికి వచ్చానన్నారు. రాబోయే రోజుల్లో ఈ గ్యాప్ రాదని కార్యకర్తలకు మాటిస్తున్నట్లు చెప్పారు. ఏసీ గదుల్లో కూర్చుంటే పేదల సమస్యలు, కష్టాలు తెలియవన్నారు చంద్రబాబు నాయుడు. క్షేత్రస్థాయిలో తిరిగితేనే అధికారులకు ప్రజల బాధలు తెలుస్తాయని చెప్పారు. అందుకే పింఛన్లు ఇంటికే వెళ్లి ఇవ్వాలని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు చెప్పానన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు రావాలని.. అదే తన కోరికగా పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలు ఎన్నో బాధలు పడ్డారని.. ఇప్పుడు ప్రజలు ఆనందంగా ఉన్నారని చెప్పారు. గత ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని గెలిపించి ప్రజలు మంచి పని చేశారని. ప్రజలు ఇచ్చిన తీర్పు రాష్ట్రానికి సంజీవనిగా మారిందన్నారు. వైసీపీ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందని.. ఇప్పుడు అప్పు అడిగినా ఎవరూ ఇవ్వడంలేదని చంద్రబాబు తెలిపారు.

**లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందజేసిన చంద్రబాబు నాయుడు..** చిత్తూరు జిల్లా, జీడీ నెల్లూరు పేదల సేవలో కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు హాజరయ్యారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందించారు. అనంతరం రైతులకు సూక్ష్మసేద్యం పరికరాలు, లబ్ధిదారులకు వివిధ పథకాలను అందించారు. పార్టీ కార్యకర్తలను అభినందించారు.

2014-19 మధ్య మనం ఎన్నో మంచి పనులు చేసినా, మనం చెప్పుకోలేక పోయామని చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనలో తాను తన పని చేసుకుంటూ పోయాను, మీరు మీ పనులు చేసుకున్నారు. పార్టీని విస్మరించామని అన్నారు. అందుకే 2004, 2019లో మనల్ని ఎవరూ ఓడించలేదు. మనకు మనమే ఓడించుకున్నామని వ్యాఖ్యానించారు. తాను ఎవరికైనా ఎక్కువ రుణపడి ఉన్నాను అంటే, అది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకి మాత్రమేనని చంద్రబాబు నాయుడు అన్నారు. జీడీ నెల్లూరు నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీడీ నెల్లూరు నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పాల్గొన్నారు. టీడీపీ కార్యక్రమాలు అమలులో మంచి పనితీరు కనబరిచిన కార్యకర్తలను సీఎం అభినందించారు

# ఏసీ గదుల్లో కూర్చుంటే ప్రజల కష్టాలు తెలియవు

**(మొదటిపేజి తరువాయి)** వేస్తున్నాం. అమరావతిని మళ్లీ పట్టా లెక్కించాం. పోలవరం నిర్మాణాన్ని వే గవంతం చేశాం.ప్రజలు మెచ్చుకునే లా మెరుగైన పరిపాలన అందిస్తాం.

**ఆర్థిక సాయం చేసే వీలుంటేనే హామీ ఇస్తాం..** జూన్‌లోగా డీఎస్సీ భర్తీ ప్రక్రియ పూర్తిచేస్తాం. అవసరమైన చోట్ల అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. మీ భూముల పత్రాలపై రాజముద్ర ఉండాలని కానీ.. నేతల ఫొటోలు కాదు. 'తల్లికి వందనం' పేరుతో ఒక్కొక్కరికీ రూ.15వేలు అందజేస్తాం. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ అందిస్తాం. మే నెలలో ఆ నిధుల విడుదల చేస్తాం. త్వరలోనే రైతులకు, మత్స్యకారులకు రూ.20వేల ఆర్థిక సాయం అందజేస్తాం. ఆర్థిక సాయం చేసే వీలుంటేనే హామీ ఇస్తాం.. లేకుంటే మాయమాటలు చెప్పను" అని సీఎం అన్నారు.

**పార్టీ కోసం త్యాగాలు చేసిన వారిని గుర్తుంచుకుంటాం: చంద్రబాబు**



తెదేపా కోసం త్యాగాలు చేసిన వారిని ఎప్పుడూ గుర్తుంచుకుంటామని ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు పర్యటనలో భాగంగా తెదేపా కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. "హైదరాబాద్‌లో మనం బలమైన పునాది వేశాం. దాని వల్లే తెలంగాణ ఆదాయం పెరిగింది. 2014-2019 మధ్య అన్నిరంగాల్లో రాష్ట్రాల్లో పరుగులు పెట్టించాం. తెదేపా కార్యకర్తలు మరో పార్టీలోకి వెళ్లరు.. వెళ్లలేరు. పార్టీ కోసం త్యాగాలు చేసిన వారిని ఎప్పుడూ గుర్తుంచుకుంటాం. తెదేపా నేతలు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండాలి. మనది మొదటి నుంచీ క్యాడర్ ఆధారిత పార్టీ. అందుకే క్లస్టర్, యూనిట్, బూత్ విధానం తీసుకొచ్చాం. ఆన్‌లైన్ సభ్యత్వానికి మంచి స్పందన వచ్చింది. కోటి 2లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారు"అని చంద్రబాబు వివరించారు.

# 'మండే' ఆంధ్రా..

### బాంబ్ పేల్చిన వాతావరణ శాఖ.. జాగ్రత్తలు అవసరం

**మార్చి నుంచే సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో మరింత ప్రభావం ఉండనుంది. మార్చి నుంచి మే వరకు శ్రీసత్యసాయి, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందట.**

రాష్ట్రంలో ఎండలు ముదురుతున్నాయి. ఫిబ్రవరి నెలలోనే వేసవి కాలం ఎంట్రీ ఇచ్చిందా అన్నంతగా గత వారం 24న (ఫిబ్రవరి) నంద్యాల జిల్లా బండిఆత్మకూరులో 38.6℃ అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ వేసవిలో సూర్యుడు మార్చి నెల నుంచే సుర్రుమనిపించనున్నాడు. ఏప్రిల్, మే లో సూర్యుడు మరింత మండనున్నాడు. భానుడు భగభగా మండిపోతున్నాడు. మధ్యాహ్నం సమయంలో బయటికెళ్తే.. చెమటలు కక్కిస్తున్నాడు. బయట అడుగు పెట్టేందుకు జనం భయపడుతున్నారు.



**మార్చి, ఏప్రిల్, మేలో తీవ్రతరం..** ఈ ఏడాది ఏప్రిల్, మే నెలలతోపాటు మార్చి నుంచే ఎండల తీవ్రత క్రమేపీ పెరగనుందని, దీంతోపాటు వడగాలుల ప్రభావం కూడా అధికంగా ఉంటుందని భారత వాతావరణ శాఖ శుక్రవారం విడుదల చేసిన బులెటిన్‌లో పేర్కొందని విపత్తుల సంస్థ ఎండి కూర్మనాథ్ తెలిపారు. మార్చి నుంచి మే నెల వరకు చూసుకుంటే శ్రీసత్యసాయి, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు తెలిపారు. తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మార్చిలో ఉత్తరాంధ్రలో ఎండ ప్రభావం ఎక్కవగా ఉంటుందన్నారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించారు.

**ప్రాణ నష్టం జరగకుండా చర్యలు..** విపత్తుల నిర్వహణ సంస్థ తగు చర్యలు తీసుకుని ఎప్పటికప్పుడు ఎండతీవ్రతపై ముందస్తుగా హెచ్చరికలు జారీ చేస్తుందన్నారు. జిల్లాయంత్రాంగం సమన్వయ చర్యలతో ప్రాణనష్టాన్ని తగ్గించగలుగుతుందన్నారు. ఎండ తీవ్రత అంచనాల నేపథ్యంలో జిల్లా అధికారులు దృష్టి సారించాలని ఇప్పటికే సూచనలు జారీ చేశామన్నారు. విపత్తుల నిర్వహణ సంస్థలోని స్టేట్ ఏమర్జన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి ఎప్పటికప్పుడు అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పులపై పర్యవేక్షిస్తామన్నారు. జిల్లా యంత్రాంగానికి రెండు రోజుల ముందుగానే ఉష్ణోగ్రత వివరాలు, వడగాల్పులు, ఎండ తీవ్రతపై సూచనలు జారీచేయనున్నట్లు చెప్పారు. రియల్ టైమ్ లో ఎండ ప్రభావం చూపే మండల అధికారులను, ప్రజలను అప్రమత్తం చేయనున్నట్లు తెలిపారు. ఎండల సమాచారం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే విపత్తుల సంస్థ స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలన్నారు. ప్రజల ఫోన్లకు విపత్తుల సంస్థ నుంచి వడగాల్పుల హెచ్చరిక సందేశాలు వచ్చినప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఎండలతో పాటు క్యుములోనింబస్ మేఘాల వలన ఆకస్మికంగా భారీవర్షాలు. పిడుగులు పడనున్నందున చెట్ల క్రింద ఉండకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

**ఎండ ప్రభావానికి గురికాకుండా వేసవి జాగ్రత్తలు..** వేసవి కాలం ఎండ తీవ్రతకు గురికాకుండా దినసరి కూలీలు ఉదయంపూటనే పనులు పూర్తిచేసుకొని మధ్యాహ్నం నీడలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఇక నుంచి మధ్యాహ్నం పూట బయటికి వెళ్లాలంటే తప్పకుండా గొడుగులు వెంట తీసుకెళ్లాలన్నారు. తెలుపు రంగు, పలుచటి కాటన్ వస్త్రాలు ధరించడం, కర్చీఫ్ కట్టుకోవడం , టోపి పెట్టుకోవడం వంటి చిన్న చిన్న జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు వీలైనంత వరకు ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. డీహైడ్రేట్ కాకుండా ఉండటానికి %హా=హా% (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్), ఇంట్లో తయారుచేసిన పానీయాలైన లస్సీ, నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు మొదలైనవి త్రాగాలి. మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి కూర్మనాథ్ సూచించారు.

## తమిళనాట ఏపీ కూటమి తరహాలో..
# డిప్యూటీ సీఎంగా విజయ్.!

తమిళనాడులో 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనుండగా.. సరిగ్గా ఏడాది కూడా సమయం లేదనే చెప్పాలి. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడే కొద్దీ తమిళనాడులో జరిగే డిస్కషన్ ఇప్పటిదాకా ఒక్కటే.. ఈసారి అధికారంలోకి అన్నాడీఎంకే వస్తుందా లేదా డీఎంకే అధికారంలోకి వస్తుందా..? కానీ ఇప్పుడు నటుడు విజయ్ పార్టీ పెట్టిన తర్వాత చర్చ వేరేలా ఉంది. విజయ్ కూడా కూటమి ఏర్పాటు చేసి ప్రజల్లోకి వెళతామని ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. నటుడు విజయ్



ఇటీవల తొలి బహిరంగ సభ ఏర్పాటు చేశారు. మూడు రోజుల క్రితం చెన్నై సమీపంలోని మహాబలిపురంలో పార్టీ కార్యకర్తలు, ముఖ్య నేతలతో మహానాడును నిర్వహించారు. సమావేశానికి రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్, ప్రశాంత్ కిషోర్ టీంలో ఈ రకంగా పని చేసిన అర్జున్ ప్రస్తుతం విజయ్ స్థాపించిన టీవీకే పార్టీలోనే ఉన్నారు. అయితే సమావేశం అనంతరం విజయ్.. ప్రశాంత్ కిషోర్ భేటీలో జరగనున్న ఎన్నికల్లో పొత్తులపైనే ప్రధానంగా చర్చ జరిగింది. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత విజయ్ అధికారంలో ఉన్న డీఎంకేను పదేపదే టార్గెట్ చేస్తూ వస్తున్నారు. అప్పుడప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ విధానాలను, బీజేపీ తీరును టార్గెట్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్న అన్నాడీఎంకేను ఎప్పుడు.? ఎక్కడా.? విమర్శించిన పరిస్థితులు లేదు. సొంతంగా కూటమి ఏర్పాటు చేసి అధికారాన్ని రక్షించుకోవాలని విజయ్ ఆలోచనగా ఉన్నట్టు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. అయితే ప్రశాంత్ కిషోర్, విజయ్ భేటీలో వీటన్నింటిపై చర్చ జరగగా ఓ క్లారిటీకి వచ్చినట్టు తెలుస్తోంది. తమిళనాడులో డీఎంకే లేదా అన్నాడీఎంకే.. ఈ రెండు ప్రధాన పార్టీలు కూడా మిగిలిన పార్టీలతో కలిసి కూటమిగా ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తూ వస్తున్నాయి. అయితే ఈ రెండు ప్రధాన పార్టీలకు శాశ్వత ఓటు బ్యాంకు అంటూ ఒకటి ఉంది. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న అన్నాడీఎంకేకు పర్మనెంట్ ఓటు బ్యాంకుగా 25 శాతం ఉండగా.. తాజాగా ఏర్పాటైన టీవీకే పార్టీకి 20 శాతం ఓట్లు రావచ్చని అంచనాగా ప్రశాంత్ కిషోర్ విజయ్‌కి చెప్పినట్టు సమాచారం. ఓటమిలో ఉన్న మిగిలిన పార్టీల ఓటు బ్యాంకు కలిస్తే మొత్తం 50 శాతానికి తగ్గకుండా అధికారంలోకి రావడానికి సులువుగా ఉంటుందని విజయ్‌కు ప్రశాంత్ కిషోర్ సూచించినట్లు తెలుస్తోంది. గతంలో డీఎంకే అధికారంలో రావడానికి ప్రశాంత్ కిషోర్ పనిచేయగా.. అందులో కీలకంగా ఉన్నటువంటి అర్జున్ ప్రస్తుతం టీవీకే పార్టీలో ఉన్నారు. ఈసారి విజయ్ తరఫున ఎన్నికల నిర్వహణ మొత్తం అర్జున్ చూసుకునేలా నిర్ణయం తీసుకున్నారు. కూటమిగా ముందుకు వెళ్దామని విజయ్ ఆలోచిస్తున్నారట. అధికారంలోకి వస్తే సీఎంగా పళనిస్వామి.. డిప్యూటీ సీఎంగా విజయ్ తమ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా పార్టీని క్షేత్రస్థాయిలో బలపరచడానికి కూడా సాధ్యమవుతుందని భావిస్తున్నారు. ఆ తర్వాతి ఎన్నికల్లో విజయ్ సొంతంగా బరిలోకి దిగితే విజయావకాశాలు మెరుగుపడతాయని సూచించినట్టు తెలుస్తోంది. ఎందుకు ఆంధ్రప్రదేశ్‌లోని 2024 ఎన్నికల ఫలితాలను ఉదాహరణగా ప్రశాంత్ కిషోర్ విజయ్‌కు క్షుణ్ణంగా వ్యవహరించినట్టు తెలుస్తోంది. 2019 ఎన్నికల్లో 151 స్థానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి బలమైన పార్టీగా ఉన్న వైసీపీని ఢీకొట్టడానికి మూడు పార్టీలు కూటమిగా ఉండడం వల్లే క్లీన్ స్వీప్ చేయగలిగిందని.. పవన్ కళ్యాణ్ కూడా పోటీ చేసిన అన్ని స్థానాల్లో వీడియో సాధించగలిగారని విజయ్‌కు చెప్పారట. ఏపీలో బీజేపీ, జనసేన, టీడీపీ కూటమిగా ఏర్పడినట్టు.. ఇక్కడ అన్నాడీఎంకే, విజయ్ స్థాపించిన టీవీకే.. అలాగే అగ్రవర్ణాలకు సంబంధించిన ఓటు బ్యాంకు అధికంగా కలిగిన పీఎంకె.. ఈ మూడు పార్టీల కలయిక ఏపీ తరహాలో సక్సెస్ అవ్వడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విజయ్, ప్రశాంత్ కిషోర్ భేటీలో చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది.

# దౌల్తాపురం గ్రామ సర్పంచ్ భర్త మృతి

**నివాళులర్పించిన ఎమ్మెల్యే విరుపాక్షి**

**చిప్పగిరి మార్చి 01 సూర్య న్యూస్ :** ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలంలోని దౌల్తాపురం గ్రామ సర్పంచ్ లక్ష్మదేవి భర్త రామాంజినేయులు ఆనారోగ్యంతో శనివారం



రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న ఆలూరు నియోజక వర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి దౌల్తాపురం గ్రామానికి వెళ్లి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం వ్యక్తం చేశారు. పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మంచి నేతను పోగొట్టుకున్నామని, వైసిపి పార్టీకి తీరని లోటు అన్నారు. సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే అన్ని విధాల తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు బి.వి.ఆర్ అభిమానులు, దౌల్తాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు ముఖ్యమంత్రి నారా లోకేష్ బాబు

**శ్రీ రాఘవేంద్రస్వామి పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు**

**మంత్రాలయం మార్చి 01 సూర్య న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్తు ముఖ్యమంత్రి మన నారా లోకేష్ బాబు అని శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ



సుభుదేంద్రతీర్థులు పేర్కొన్నారు. శనివారం శ్రీ మఠంలో జరిగిన రాఘవేంద్రస్వామి పట్టాభిషేక మహోత్సవం కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ ను ఉద్దేశించి మాట్లాడారు. నారా లోకేష్ బాబు సహృదయులని పితృ వాక్య పరిపాలకుడని తల్లి నారా భువనేశ్వరి ఆదేశాలతో నాడు మంత్రాలయం వచ్చి రాఘవేంద్రస్వామిని దర్శించుకున్నారని తెలిపారు. యువ శక్తి, యువగళం పేరుతో యువత ఆకర్షించి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేశారని కొనియాడారు. తండ్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి అనుభవంతో భవిష్యత్తు ముఖ్యమంత్రి కావాలని, చంద్రబాబు నాయుడు కేంద్రం లో ప్రముఖ స్థానం పొందాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

### హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ గా అంకంపాలెం గ్రామానికి చెందిన

# కరుటూరి విజయశాంతి


**ఆత్రేయపురం మార్చి 01సూర్య న్యూస్ :** అంకంపాలెం గ్రామానికి చెందిన కరుటూరి రఘనాద్ చౌదరి భార్యనిమ్మగడ్డ విజయశాంతి హైకోర్టు అడ్వకేట్ రాయలసీమ



యూనివర్శిటీ స్టాండింగ్ కౌన్సిల్ గా హైకోర్టు లో నియమితు లయ్యారు. ఈ పదవి రావటానికి సహకరించిన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, యవనేత లోకేష్ బాబు కి, కోత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుదప కృష్ణమూర్తి, సెంట్రల్ డేల్టా ప్రాజెక్ట్ వెస్.చైర్మన్ కరుటూరి నరసింహరావు, గ్రామ సర్పంచ్ యమ్.రాజు, మండల తెలుగురైతు అధ్యక్షుడు కరుటూరి వరప్రసాద్, తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

# బడ్జెట్ బాగుంది:ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట మార్చి01 సూర్య న్యూస్** అభివృద్ధి,సంక్షేమం వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టిన బడ్జెట్ బాగుందని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు.



శనివారం జగ్గయ్యపేట పట్టణం లోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 3.3 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టారని అన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని, పరిశ్రమలను, కాంట్రాక్టు వ్యవస్థను పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేశారని అన్నారు వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఇటు సంక్షేమం, అటు అభివృద్ధి వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి బడ్జెట్ ప్రవేశ పెట్టడం హర్షనీయమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలు సలహాలతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని తాతయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొఠారు సత్యనారాయణ ప్రసాద్, కసుకుర్తి శ్రీనివాసరావు, షేక్ ఖాసిం, సయ్యద్ అన్వర్, ముండ్లపాటి రాము, పల్లెబోయిన నాగరాజు, షేక్ నభి ,అక్బర్, షేక్ షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

### పట్టణంలో ఘనంగా మాదిగ

# అమరవీరుల సంస్కరణ దినోత్సవం కార్యక్రమం

**నివాళులర్పించిన పలువురు మాదిగ నాయకులు**

**కావలి మార్చి 01 సూర్య న్యూస్** మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మార్చి 1వ తారీకు మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కావలి పట్టణంలోని



భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు విగ్రహం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చేవూరు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎం ఈ ఎఫ్ ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు మాదిగ పాల్గొని అమరవీరుల యొక్క ప్రాణ త్యాగాలు ముందు మనం చేసే ఉద్యమం. మనం గడిపిన జైలు జీవితాలు చాలా చిన్నవి అని వివరించారు. తమ నాయకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు అలుపెరగని పోరాటానికి వారి ప్రాణ త్యాగాలే కారణమని తెలిపారు. వారిని స్మరణ చేసుకుంటు అమరవీరుల చిత్రపటాలకు పూలతో నివాళులు అర్పించారు. అలాగే చేవూరు కిరణ్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం త్వరలోనే వర్గీకరణ చేయాలని ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి నియోజకవర్గ అధ్యక్షులు అక్కలగుంట ఏసు మాదిగ ఎం ఎస్ పి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గారా జానకి కావలి నియోజకవర్గం ఉపాధ్యక్షులు కత్తి శివయ్య మాదిగ ఎం ఎల్ ఎఫ్ రాష్ట్ర నాయకులు గౌడ్ పేరు కొండయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు మంద మహేష్ మాదిగ. పోట్లూరు శ్రీనివాసులు మాదిగ. చేవూరు విక్టర్ బాబు మాదిగ ఏ ఊరు శ్రీహరి చేవూరు తిరుమలరావు మనోజ్ యోహాన్ రవి చేవూరు శివ రాపూరు, సుధీర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో గంగిరెడ్డి హత్య కేసు ముద్దాయి

**పులివెందుల మార్చి 01సూర్య న్యూస్:** లింగాల మండలం దిగుపల్లి గ్రామంలో జరిగిన పప్పూరి గంగిరెడ్డి హత్య కేసులో ముద్దాయిని పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ రూరల్ సీఐ వెంకటరమణ శనివారం మీడియా ముందు హాజరు పరిచారు. ఈ సమావేశంలో డీఎస్పీ మురళి నాయక్ మాట్లాడుతూ లింగాల మండలం చెందిన కేతిరెడ్డి ప్రతాపరెడ్డికి ఆయన అన్న కేతిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి కి 4 ఎకరాల 50 చొప్పున వ్యవసాయ భూమి ఉండేదని ముద్దాయి అన్న సుమారు పది సంవత్సరాల క్రితం తన భూమిని మృతుడు పప్పూరి గంగిరెడ్డి చిన్న కుమారుడైన దామోదర్ రెడ్డికి అమ్మినట్లు తెలిపారు. అరటి పంట కోత ఉన్నప్పుడు ముద్దాయి పొలంలోకి లారీ వచ్చేదానికి దారి లేదని మృతుడు గంగిరెడ్డి గొడవ పడుతుండేవాడని. హత్య జరిగిన రోజు ముద్దాయి అరటి గెలలకు పోట్లు పెట్టే దానికి మచ్చు కత్తి



తీసుకొని తోట దగ్గరికి వెళ్ళాడని పోట్లు పెట్టుకుంటున్న ముద్దాయితో గంగిరెడ్డి రేపు నా తోటలో నుండి నీ తోటలోకి లారీ ఎలా వస్తుందో నేను చూస్తానంటూ గొడవకు దిగాడని అన్నదమ్ముల తోటలో దారి లేకుండా ఎలా పోతుందంటూ ముద్దాయి గంగిరెడ్డి తో వాగ్వాదానికి దిగాడని. ఈ గొడవలో గంగిరెడ్డి తన వద్ద ఉన్న మచ్చుకత్తిని ముద్దాయి పైకి విసరగా ముద్దాయి కాలుకి తగిలిందని. నాపైకే కొడవలి విసురుతావా అంటూ ముద్దాయి తన వద్ద ఉన్న మచ్చు కత్తి తో పప్పూరి గంగిరెడ్డిని మెడపై తల వెనక భాగంలో నరకడంతో మృతి చెందినట్లు తెలిపారు. ముద్దాయి అక్కడి నుండి పరారైనాడని ముద్దాయి సత్యసాయి జిల్లా ముదిగుబ్బలో ఉన్నట్లు సమాచారం అందడంతో రూరల్ సీఐ వెంకటరమణ అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

### ప్రతినెలా ఒకటో తేదీన రాష్ట్రంలో...

# పింఛన్ల పండుగ

**రూ.68లక్షల మంది లబ్ధిదారులకు ఒకటో తేదీనే పింఛన్లు**

**ఎస్సీ ఎస్టీ బీసీలకు బడ్జెట్‌లో పెద్దపీట**

**ఈ ఏడాదిలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ**

**మున్సిపాలిటీల ఆదాయాన్ని ఖర్చు చేసుకునే స్వేచ్ఛ మున్సిపాలిటీలకే**

**రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**నెల్లూరు మార్చి 01 సూర్య న్యూస్ :** ప్రతినెలా ఒకటో తేదీన రాష్ట్రంలో పింఛన్ల పండుగరోజు అని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు.



శనివారం ఉదయం నగరంలోని 54వ డివిజన్ భగత్ సింగ్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు అందించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమవుతూ వారు తెలిపిన పలు సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల ఒకటో తారీఖున రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ పండుగరోజుగా చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల ఒకటో తారీకు 68 లక్షలు మంది లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ఒకటో తారీఖునే 99 శాతం పింఛన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి వృద్ధులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు, మంచానికి పరిమితమైన వికలాంగులకు రూ.15వేలు అందిస్తున్నామని, అన్నా క్యాంటీన్లు ప్రారంభించి పేదల ఆకలి తీరుస్తున్నామని, దీపం పథకం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు మంత్రి పునరుద్ఘాటించారు. తమ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు పెద్దపీట వేసిందన్నారు. ఈ ఏడాది నుంచే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేసేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లు చెప్పారు. తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు వుంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15వేలు, అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం కింద రైతులకు ఏటా రూ.20వేలు ఆర్థికసాయం అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీగా వున్నప్పటికీ ముఖ్యమంత్రి అపార అనుభవంతో అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఎన్నికల హామీలను ఒక్కొక్కటీగా అమలుచేస్తున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలకు ప్రజలు కట్టే పన్నుల ఆదాయాన్ని ఆయా మున్సిపాలిటీలే అభివృద్ధి పనులకు వినియోగించుకునే స్వేచ్ఛను ముఖ్యమంత్రి కల్పించడంపై సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది చాలా గొప్ప నిర్ణయంగా మంత్రి నారాయణ చెప్పారు. రానున్న మూడు సంవత్సరాల్లో ప్రతి ఇంటికి తాగునీటి కొళాయి అందించాలని సంకల్పించామని, తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజల అవసరాలను గుర్తించి వారి బాగోగులు చూస్తున్నామని మంత్రి నారాయణ వివరించారు. మంత్రి వెంట జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, డిప్యూటీ మేయర్‌లు రూప్‌కుమార్ యాదవ్, తహసీన్, స్థానిక కార్పొరేటర్ షేక్ సఫియా తరితరులు పాల్గొన్నారు.

### భక్తులతో కిటకిటలాడిన...

# వాడపల్లి వెంకన్న ఆలయం

**వెంకటేశ్వర స్వామి ఒక్కరోజు ఆదాయం 45 లక్షలు**

**ఆత్రేయపురం మార్చి 01 సూర్య న్యూస్ :** అధిక సంఖ్యలో భక్తులు శనివారం వాడపల్లి వెంకన్నను దర్శించుకున్నారు. కోనసీమ తిరుమల తిరుపతి గా ప్రసిద్ధిగాంచిన ఏడు వారాల వెంకన్న వెంకటేశ్వర







స్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. అర్చక స్వాములు బేద పండితులు వేదమంత్రాలతో తెల్లవారి జామున సుప్రభాత కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని మేలుకొలిపారు. అనంతరం స్వామివారికి హారతులు అందజేసి భక్తులకు హారతి భాగ్యం కల్పించారు. రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. కొంతమంది భక్తులు వారి మొక్కలు చెల్లించుకోవడం కోసం రాత్రి వేళలో సుధీర ప్రాంతాల నుండి కాలనడకన నడిచి వచ్చారు. ముందుగా విశిష్ట గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయం చుట్టూ గోవిందా గోవిందా అంటూ ఏడు ప్రదక్షిణాలు చేశారు. స్వామివారిని దర్శించుకుని వారి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ఆలస్ ఇబ్బందితో, పోలీసు వారి సహకారంతో ఎక్కడ ఇటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రత్యేక భద్రత కల్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అన్న సమారాధన వంటి ఏర్పాటు చేశారు. అలాగే స్వామివారికి భక్తులు సమర్పించినవి వివిధ దర్శనాలు పూజలు, లడ్డు ప్రసాదాలు, ఆదాయం శనివారం ఒక్కరోజు 44 లక్షల 31,149 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారి తెలిపారు.

# మహిళా దినోత్సవ వేడుకలు

**జగ్గయ్యపేట మార్చి01 సూర్య న్యూస్ :** మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ లక్ష్మీ పాల్గొన్నారు. మార్చి 1 నుండి మార్చి 8 వరకు జరిగే




మహిళా వారోత్సవాలలో భాగంగా శనివారం గ్రామంలో ఉన్న ఎంపీపీ స్కూల్ నుండి ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ గురించి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మి భార్గవి, ఏసీ డిపిఓ నాగమణి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాణావతు సూర్య కుమారి, అంగన్వాడీ టీచర్లు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు మంగతాయరు,ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు భూక్య గీతా, పంచాయతీ కార్యదర్శి సైదా నాయక్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

### భక్తి ముసుగులో ఎల్లార్తి దర్గాలను దోచుకుంటున్న

# వక్ఫ్ బోర్డు అధికారులు...!

**ఆదాయం అవినీతి ఫుల్...అభివృద్ధి నిల్...?... వక్ఫ్ బోర్డు అధికారులపై ఎల్లార్తి గ్రామస్తుల ఆగ్రహం...!**

**హుండీ లెక్కింపు సమయంలో ఉన్న శ్రద్ధ దర్గాల అభివృద్ధిలో లేదేందుకు...?**

**దర్గాల హుండీ లెక్కింపు సమయంలో మాత్రమే దర్గాలకు వస్తారు...అభివృద్ధిని మరుస్తారా అన్న గ్రామస్తులు..**

**గ్రామస్తులు వక్ఫ్ బోర్డు అధికారుల మధ్య వాగ్వాదం పోలీసుల రాకతో సద్దుమణిగిన వ్యవహారం**

**హొళగుంద మార్చి 01 సూర్య న్యూస్:** జిల్లాలోనే కులమతాలకు అతీతంగా ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి హజరత్ షేక్షావలి శాషావలి దాదాల దర్గా హుండీ లెక్కింపు కార్యక్రమం శనివారం వక్ఫ్ బోర్డు అధికారులు సూపర్డెంట్ షేక్ మహమ్మద్ హుస్సేన్, ఎల్లార్తి దర్గా ఈవో ఇమ్రాన్, వక్ఫ్ బోర్డు డివిజనల్ ఇన్స్పెక్టర్ సోహెల్ సమక్షంలో దర్గాల హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ హుండి లెక్కింపు కార్యక్రమానికి వచ్చిన అధికారులతో గ్రామస్తులు సర్దార్ మల్లికార్జున చిదానంద తదితరులు వాగ్వాదానికి దిగారు. దర్గాల హుండీ సమయంలో ఉన్న శ్రద్ధ వక్ఫ్ బోర్డు అధికారులు దర్గాల అభివృద్ధికి ఎందుకు పాటుపడటం లేదని వారిని సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో వారిరువురి మధ్య కాస్త వాగ్వాదం చోటుచేసుకుంది దీంతో వెంటనే హొలగుంద ట్రైనీ ఎస్సై షేక్ మహబూబ్ బాషా పోలీసులు ఘటన స్థలానికి వచ్చి గ్రామస్తులు అధికారుల ను సంజాయించారు. దీంతో వాగ్వాదానికి తెరబడింది. అయితే గత 2014 సం.నుండి ఎల్లార్తి దర్గాలు వక్ఫ్ బోర్డు ఆధీనంలో వచ్చాయని అయితే నాటినుండి నేటి వరకు దర్గా నుండి ఎన్నో కోట్లు వక్స్ బోర్డుకు చేరిందని, అయితే డబ్బులు లెక్కింపులో ఉన్న శ్రద్ధ దర్గా అభివృద్ధిలో అధికారులు చూపలేదని గ్రామ స్తులు మండిపడ్డారు. దర్గా నుండి అధికారులు తీసుకున్న డబ్బులలో ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలే దని అయితే ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వంలోనైనా ఎల్లార్తి దర్గాకు కొత్త



రూపురేఖలు వచ్చేలా చూడాలని వారు అధికారు లు కోరారు. హుండీ లెక్కింపు లో కూడా బహిర్గతంగా ప్రజలకు ప్రచారం చేయకుండా ఇరుకు గదులలో కేవలం వీడియో రికార్డు మాత్రమే చేస్తూ హుండి లెక్కింపు ఎలా చేస్తారని గ్రామస్తులు అన్నారు. అంతేకాకుండా లెక్కింపు చేస్తా మని చాటింపు కూడా వేయలేదని అసలు వక్ప బోర్డు అధికా రులు వస్తున్న విషయం కూడా ఏ ఒక్కరికి తెలియకుండా గోప్యంగా ఉండి లేఖంపు చేయడం ఏంటని వారు అన్నారు. అయితే ప్రస్తుతం కోటి 75 లక్షలతో టెండర్ జరిగిందని ఇప్పటికైనా ఎల్లార్తి దర్గాలను అన్ని విధాలుగా అభివృద్ధిప రిచేలా అడుగులు వేయాలని గ్రామస్తులు వారిని కోరారు.

**రాజకీయ ప్రలోభం వల్లే దర్గాను అభివృద్ధి చేయలేకపోతున్నాం – వక్ఫ్ బోర్డు సూపరింటెండెంట్ షేక్ మొహమ్మద్ హుస్సేన్**



దర్గా నిర్వహణ అభివృద్ధి విషయంలో రాజకీయ ప్రలోభం రావడం వల్లే తాము అభివృద్ధి చేయలేకపోతున్నామని ప్రస్తుతం ఈ రాజకీయ ఒత్తిడి లేకుండా చూసేందుకు వక్ఫ్ బోర్డు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే హుండీల వద్ద ఎక్ఫ్ ఆర్మీ భద్రత ను ఉంచి , హుండీ భద్రతతో పాటు మరికొన్ని సదుపాయాలను కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఉండి లెక్కింపు డబ్బులను బ్యాంకులో డిపాజిట్ చేసి విజయవాడలోని ప్రధాన కార్యాలయానికి వివరాలను తెలియజేస్తామని అన్నారు.

సూర్య
ఆదివారం 02 మార్చి, 2025

## వలసల లేకుండా చూసే విధంగా

# పని చేస్తాం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథకంలో నడిపిస్తాం**

**శ్రీ మఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కారిడార్ ను**

**ప్రారంభించారు:మంత్రి నారా లోకేష్ బాబు**

**మంత్రాలయం మార్చి 01 సూర్య న్యూస్** రాష్ట్రంలో మరీ ముఖ్యంగా రాయలసీమ పశ్చిమ ప్రాంతంలో వలసలు లేకుండా చూసే విధంగా పని చేస్తామని ప్రజలందరీ






ఆశిస్సులు తమ పై ఉండాలని మంత్రి నారా లోకేష్ కోరారు. శనివారం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో జరిగిన పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆనాడు మా తల్లికి ఫోన్ చేసి స్వామి వారు తమను రమ్మన్నారని ఈ విషయం పై తల్లిని అడిగితే నీ మనసులో వెళ్లాలని ఉంటే వెళ్లు అందని అందుకే అప్పుడు మంత్రాలయం వచ్చానన్నారు. ప్రజల కోసం ఏర్పడిన కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజల సంక్షేమానికి కష్టపడతామని ప్రజలు సంతోషంగా ఉండాలి, సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. అనంతరం ప్రధాన రహదారిలో శ్రీ మఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కారిడార్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు

## మంత్రి లోకేష్ కు శ్రీ రాఘవేంద్ర స్వామి అనుగ్రహ ప్రశస్తి అవార్డు ప్రదానం బహుకరించిన

# శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు

**మంత్రాలయం మార్చి 01 సూర్య న్యూస్** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో జరుగుతున్న శ్రీ గురు







వైభవోత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్,ఆర్టీజీ శాఖా మంత్రి నారా లోకేష్ కు పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు రాఘవేంద్ర అనుగ్రహ ప్రశస్తి అవార్డును ప్రదానం చేశారు. శనివారం మంత్రాలయం చేరుకున్న ఆయనకు హెలిప్యాడ్ గ్రౌండ్ లో శ్రీ మఠం మేనేజర్ సురేష్ కోనాపూర్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి సూపరింటెండెంట్ పురాణిక అనంతాచార్ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి,కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మంత్రాలయం టీడీపీ ఇంఛార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి యువ నాయకులు రామకృష్ణ రెడ్డి రాకేష్ రెడ్డి ఇతర నాయకులు జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. దర్శనార్థం శ్రీ మఠం చేరుకున్న ఆయనకు శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు మాజీ ఓయస్డీ ఎస్కె శ్రీనివాసరావు మేనేజర్ వెంకటేష్ జ్యోషి ఆధ్వర్యంలో గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళ హారతులు స్వీకరించారు అనంతరం పీఠాధిపతులు నిర్వహించిన శ్రీ రాఘవేంద్రస్వామి పాదుకా పట్టాభిషేక మహోత్సవం పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్ర అనుగ్రహ ప్రశస్తి అవార్డును ప్రదానం చేశారు.

## విద్యార్థులకు ఉచిత...

# కంటి అద్దాల పంపిణీ





**యాడికి మార్చి 01 సూర్య న్యూస్:** పట్టణం లోని జే సీ యన్ ఆర్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల,ప్రకాశం మున్సిపల్ హైస్కూల్ , జె హెచ్ ఆర్ ఎం బాలికల ఉన్నత పాఠశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మరియు ఇతర పాఠశాలల లో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాసివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులలో 186మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు అందచేశారు.ఈ కార్య క్రమం లో ప్రకాశం ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయులు యం బీ నటరాజు, ఈ .సుధాకర్, జే సీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు. బి.శ్రీనివాసులు, వై.వెంకటేష్, సీ.రంగనాయకులు, మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే.రాధాకృష్ణ, టీ.సూర్య నారాయణ ,వై రవీంద్ర తదితర ఉపాధ్యాయినీ.ఉపాద్యాయులు మరియు సిబ్బందిపాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి...

# డాక్టర్ ఎప్పుడు వస్తాడో ఎప్పుడు వేళ్తాడో తెలియదు..!

**విధులకు హాజరు కాని వైద్యుడు..?...సొంత పనుల మీద ఉన్న శ్రద్ధ,, వైద్యం మీద లేదని ఆరోపణలు..!**

**మహబూబాబాద్ మార్చి 01 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల వైద్యం అందని ద్రాక్షగా మారింది.ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ ఎప్పుడు వస్తాడో ఎప్పుడు వెళ్తాడో తెలియడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. 24 గంటలు పని చేయవలసిన బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టరు విధులకు సరిగా హాజరు కాకపోవడంతో రోగులు అటువైపు కూడా కన్నెత్తి చూడటం లేదని తెలుస్తుంది.గతంలో రోగులతో కలకలలాడిన ఆరోగ్య కేంద్రం నేడు డాక్టర్ విధులకు సరిగా హాజరు కాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెలవెలబోతుంది.వివరాల్లోకి వెళ్తే శనివారం వచ్చిందంటే వారు మూడు గంటలకే డాక్టర్ తలుపులు వేసుకుని ఇంటి బాట పడుతున్నాడు.గతంలో నిత్యం ఉదయం 10:30 నుంచి ఒంటిగంట వరకు రోగులకు ఓపి సేవలు సుమారుగా 60 నుంచి 150 మంది వరకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యం అందించే వారు. డెలివరీ ల విషయంలో బయ్యారం ఆసుపత్రి లో సేవలు రికార్డు స్థాయిలో అందించేవారు .కానీ నేడు రోగులకు వైద్యం చేసే నాధుడు




లేక డాక్టర్ సరిగా ఆసుపత్రికి రాక రోజు 20 నుండి 30 మంది ఓపి పేషెంట్లు వస్తే మహా గగనమే అవుతుంది.గర్భిణీ మహిళలకు డెలివరీ ల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందుబాటులో ఉన్న వైద్యుడు నిర్లక్ష్యం వల్ల గర్భిణీలు ప్రయివేటు ఆసుపత్రిలో వైద్యం కోసం వెలుతున్నారు.డాక్టర్ తమ సొంత పనులకు ఇచ్చిన ప్రాధాన్యత ఆసుపత్రిలో తన విధుల పట్ల ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపణలు ఉన్నాయి.శనివారం మధ్యాహ్నం సమయం లో డాక్టర్ భోజనము విరామం తరువాత తమ విధులకు హాజరు కాలేదు.దీనిపై ఆసుపత్రి సిబ్బందిని డాక్టర్ విధుల పట్ల ఆరా తీయగా ఉదయం వచ్చారని,మధ్యాహ్నం జిల్లా కేంద్రంలో డిఎమ్ హెచ్ ఓ కార్యాలయంలో మీటింగ్ కు వెళ్లారని బదులిచ్చారు.దీనిపై జిల్లా హెల్త్ ప్రోగ్రాం వైద్యులు డాక్టర్ విజయకుమార్ ను వివరణ కోరగా శనివారం జిల్లా డిఎమ్ హెచ్ ఓ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యులు ఎవరికి మీటింగ్ లేదని తెలిపారు.దీనిపై జిల్లా డిఎమ్ హెచ్ ఓ మురళిధర్ ను వివరణ కోరగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్స్ కు మా కార్యాలయంలో ఎటువంటి మీటింగ్ జరుగ లేదు.బయ్యారం ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని లేని ఎడల చర్యలు తీసుకుంటామన్నారు.

# వాడపల్లి కొత్త బ్రిడ్జి ఓ మధుర జ్ఞాపకం

**టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం**

**కాలినడకన వాడపల్లి వెంకన్న సన్నిధికి**

**ఆత్రేయపురం,మార్చి 01 సూర్య న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లేందుకు ప్రధాన పంట కాలువపై తన హయాంలో



నిర్మించిన బ్రిడ్జి నేడు ఆలయానికి వెళ్లే భక్తులకు ప్రధాన మార్గంగా ఉపయోగపడు తోందని, ఈ బ్రిడ్జి నిర్మాణం చేయడం ఓ మధుర జ్ఞాపకమని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం ఆయన కొత్తపేటలోని తన స్వగృహం వద్ద నుంచి వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి కాలినడకన వెళ్లి స్వామి వారిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మార్గమధ్యంలో లొల్ల వద్ద కాలువపై ఉన్న కొత్త బ్రిడ్జిపై సేద తీరారు. ఈ సందర్భంగా అప్పటి బ్రిడ్జి నిర్మాణ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గతంలో వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి వెళ్ళడానికి లొల్ల గ్రామం మీదుగా వెళ్ళేందుకు ఒకటే బ్రిడ్జి ఉండేదన్నారు. ఇరుకైన ఈ వంతెనపై భక్తులు, వాహనాలు వెళ్ళేందుకు ఇబ్బందులు ఎదురయ్యేవన్నారు. దీంతో 2018 సంవత్సరంలో తాను శాసనమండలి ఇన్చార్జి చైర్మన్ గా ఉన్న సమయంలో ఈ బ్యాంక్ కెనాల్ పై బ్రిడ్జి నిర్మాణం కోసం ఎంతో కృషి చేశానని చెప్పారు. మోడరైజేషన్ నిధులు రూ.1.98 కోట్లు విడుదల చేయించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టామన్నారు. ఈ వంతెన నిర్మించిన తర్వాత వాడపల్లికి వెళ్ళేందుకు విశాలమైన మార్గం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో అందుబాటులోకి వచ్చిన కొత్త మార్గమే ఇప్పుడు ప్రధాన మార్గంగా మారిందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి ప్రతి శనివారం పెద్ద సంఖ్యలో వచ్చే ఆర్టీసీ బస్సులు, కార్లు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా గుడి వద్దకు చేరుకోవడానికి ఈ రోడ్డు, ఈ బ్రిడ్జి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. తద్వారా ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరిగిందన్నారు. భవిష్యత్తులో వాడపల్లి వెంకన్న ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# అగ్నికి అహూతి ఐన పూరిల్లు

**25 వేల రూపాయలు ఆర్థిక సాయం**

**బాధితులకు అండగా నిలబడిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి**

**కావలి మార్చి 0 1సూర్య న్యూస్** కావలి పట్టణంలోని వడ్డిపాళెం కనకదుర్గ ఆలయం వద్ద 30,,32వ వార్డుల్లో షార్ట్ సర్క్యూట్ తో గ్యాస్ సిలిండర్ పేలి అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమైన పూరిల్లు బాధ్యులకు కావలి మాజీ ఎమ్మెల్యే అండగా నిలబడ్డారు.తన వంతుగా బాధిత కుటుంబానికి



25వేల రూపాయల ఆర్థిక సాయం అందజేతుబాధిత కుటుంబాన్ని ఫోన్లో మాట్లాడి పరామర్శించరు.మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఆదేశాలతో ఆ ఇంటి కుటుంబానికి అండగా మేమున్నాం అంటూ ముందుకు వచ్చిన వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కనమర్ల పూడి నారాయణ,, పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డిలు చెరో (5o5)10,000 వేల రూపాయలు ఆర్థిక సాయం ఆ కుటుంబానికి అందజేశారు.కష్టం వచ్చిన చోట దేవుడు ఉంటాడో లేదో తెలియదు కానీకావలి నియోజకవర్గంలో తన నియోజకవర్గ ప్రజలకి ఎలాంటి సమస్య వచ్చినా ప్రతాప్ రెడ్డి అండగా ఉంటాడని మరోసారి నిరూపించారు.

## నివాళులర్పించిన జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి

**పామిడి మార్చి 01 సూర్య న్యూస్** మండల పరిధిలో ఉన్నటువంటి కత్రిమల గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టి కార్యకర్త మాల ఓబులేసు అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకున్న కత్రిమల చెన్నకేశవరెడ్డి ఓబులేసు మృతదేహానికి



పూలమాలలు వేసే నివాళులర్పించారు చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం నన్ను కష్టపడి గుర్తింపు తెచ్చుకున్నారు నేను ఎన్నికలలో పోటీ చేసినప్పుడు కూడా మీరు కుటుంబం అండగా ఉండి పార్టీ కోసం పనిచేశారని ఓబులేష్ మృతి పార్టీకి తీరనిలోటని సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కత్రిమల సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి రమణ రేడ్డి మరియు గ్రామస్తులు నివాళులర్పించారు.


## నుడా ఆధ్వర్యంలో నగరాలు, పట్టణాల...


# అభివృద్ధికి కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ ఆనంద్

**ప్రజలకు అందుబాటు ధరలలో ఇంటి స్థలాలు...నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి**

**ఐ లవ్ యు నెల్లూరు బోర్డులను ఏర్పాటు చేయాలని వినతి...నుడా అథారిటీ సమావేశంలో 21 అజెండా అంశాలకు ఆమోదం**

**నెల్లూరు మార్చి01 సూర్య న్యూస్** నెల్లూరు అర్బన్ డెవలప్మెంటు అథారిటీ (నుడా) ఆధ్వర్యంలో నెల్లూరు నగరంతో పాటు పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ నుడా కమిటీ సభ్యులు, అధికారులకు సూచించారు. శనివారం నెల్లూరు నగరంలోని వేదాయపాలెం గాంధీనగర్లో గల నుడా కార్యాలయంలో నుడా అథారిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నుడా వైస్ చైర్మన్ సూర్యతేజ, నుడా అథారిటీ సభ్యులు హాజరైయ్యారు. తొలుత 21 అజెండా అంశాలను కమిటీ ఆమోదం కోసం నుడా జూనియర్ అకౌంట్ ఆఫీసర్ సురేష్ చదివి వినిపించారు. నుడా కార్యకలాపాల కోసం సిబ్బంది నియామకం, లేఅవుట్ల అభివృద్ధి, బడ్జెట్ కేటాయింపులు అజెండాలో ప్రధాన అంశాలుగా పొందుపరిచారు. అజెండాలోని అంశాలవారీగా సభ్యుల సమక్షంలో కలెక్టర్ సమీక్షించి ఆమోదించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు నగర అభివృద్ధితో పాటు నుడా పరిధిలోని ప్రాంతాల్లో మంచి లేఅవుట్లు వేసి ప్రజలకు తక్కువ ధరకు ఇంటిస్థలాలు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఒక ప్రత్యేక కార్యాచారణతో పనిచేయాలని పిలుపునిచ్చారు.





నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంతో పాటు జిల్లాలోని పలు పట్టణాలు, పంచాయతీల్లో అన్ని అనుమతులతో ఎంఐజి లేఅవుట్లు, నుడా ఆధ్వర్యంలో లేఅవుట్లు వేసి తక్కువ ధరకు ఇంటి స్థలాలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. అనుమతులు లేని లేఅవుట్లలో ప్లాట్లు కొనవద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి లేఅవుట్లు వేస్తున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ భూమిని నుడా స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించారు. మన నెల్లూరు ప్రత్యేకతను చాటేలా ఐ లవ్ యు నెల్లూరు సెల్ఫీ బోర్డులను కలెక్టరు కార్యాలయంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఏర్పాటు చేయాలని విన్నవించారు. అలాగే నగరంలోని షాపింగ్ కాంప్లెక్స్లు, దుకాణాలు, పాఠశాలలు, కళాశాలల వద్ద ఐ లవ్ యు నెల్లూరు సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఆ నియోజకవర్గాల పేరుతో సెల్ఫీ పాయింట్లను అందంగా ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో నగరంలోని ఇనుగాలమ్మ గుడి సమీపంలో ఎన్టిఆర్ నెక్లెస్ రోడ్డు వద్ద తాను ఏర్పాటుచేసిన ఐలవ్యు నెల్లూరు సెల్ఫీ పాయింట్ చాలా అందంగా ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. అదేతరహాలో మంచి ప్రదేశంలో ఇప్పుడు ఏర్పాటుచేస్తామన్నారు. వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ మాట్లాడుతూ 11మంది నుడా అథారిటీ సభ్యుల ఆధ్వర్యంలో నుడా అథారిటీ సమావేశం నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకు న్నట్లు చెప్పారు. కొత్త లేఅవుట్ల ఏర్పాటు, నుడా అభివృద్ధి కార్యక్రమాలు, నుడా బడ్జెట్కు కమిటీ ఆమోదం తెలిపినట్లు వైస్ చైర్మన్ చెప్పారు. నుడా ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తూ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, ఆర్ అండ్ బి ఎస్ఈలు దేశ్నాయక్, గంగాధర్, పరిశ్రమల శాఖ జిఎం ప్రసాద్, ఆర్డీవో వంశీకృష్ణ, ముఖ్య ప్రణాళి కాధికారి కె హిమబిందు, నుడా సెక్రటరీ పెంచలరెడ్డి, ప్రణాళి కాధికారి ఎం హిమబిందు, అకౌంట్స్ ఆఫీసర్ హేమలత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఈశ్వర్రాజు, డిటి దానియేలు, నుడా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# తేజ డివిఆర్ కళాశాలలో సౌకర్యాలు

**కల్పించడంలో యాజమాన్య శూన్యం..!...నానా తంటాలు పడుతున్న విద్యార్థులు..!**

**నిలబడే చోటు లేక రోడ్డుపైనే విద్యార్థుల పడిగాపులు**

**ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ తీవ్ర నిరసన వ్యక్తపరుస్తున్న విద్యార్థులు తల్లిదండ్రులు**

**నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న తేజ డివిఆర్ కళాశాల యాజమాన్యం**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 01 సూర్య న్యూస్** నందిగామలో మార్చి ఒకటో తారీఖున ప్రారంభమైన ఇంటర్ పరీక్షలకు తేజ డివిఆర్ మరియనివాస్ చైతన్య సరస్వతి సిద్ధార్థ



సహకార జూనియర్ కళాశాల కెవిఆర్ కళాశాల లో పరీక్షా కేంద్రాలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే అన్ని కళాశాలలో ముందుగా వచ్చిన విద్యార్థులకు సౌకర్యార్థం నిలబడటానికి కూర్చోవడానికి తగిన పరిస్థితులు ఉన్నాయి.కానీ తేజ డివిఆర్ కళాశాల మాత్రం రోడ్డుపైన ఉండడం యాజమాన్యం గేటు మూసివేసి ముందుగా వచ్చిన విద్యార్థులను కనీసం నిలబడే చోటు లేకుండా నడిరోడ్డు పైన ఎండలో నిలబెట్టారు. కనీసం నిలబడటానికి టెంట్లు కూడా వేయని పరిస్థితి. ఒక్క చెట్టు లేదు మరోపక్క విపరీతమైన ట్రాఫిక్ లో విద్యార్థులు నానా తంటాలు పడుతున్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ కనీస సౌకర్యాలు లేని కళాశాలకు పరీక్షా కేంద్రాలుగా ప్రభుత్వం ఏర్పాటు చేయవద్దని విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడవద్దని తీవ్ర స్వరంతో ఆక్షేపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారులు,పోలీసు వారు తక్షణమే స్పందించి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయని కళాశాలపై చర్యలు తీసుకొని మునుముందు ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.కళాశాలపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో ప్రజలు, విద్యార్థులు వేచి చూడాల్సిందే.

## అభివృద్ధికి నోచుకోని మెట్ట ప్రాంతాలకు

# నీరు అందేనా...!

**నామమాత్రం ప్రాజెక్టులు అభివృద్ధి ఎక్కడ...!**

**ఇప్పటి వరకు రైతులకు న్యాయం చేకూరని ప్రాజెక్టులు...!**

**నాయకుల మాటలు తప్ప నీటి సాంద్రత లేని ప్రాంతంగా మారనుందా...!**

**ప్రభుత్వాలు మారిన తలరాత మారని వెనుకబడిన మెట్ట ప్రాంతంగా ఉదయగిరి...?**

**ప్రశ్నార్థకంగా మారిన నీటిపారుదల ప్రాజెక్టులు**

**ఉదయగిరి మార్చి 01సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ప్రవేశపెట్టిన బడ్జెట్ వెనకబడిన ప్రాంతాల సాగు త్రాగునీటి ప్రాజెక్టులకు కేటాయింపులో తీవ్రమైన అన్యాయం



చేసిందని, ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మాదాల శ్యాంప్రసాద్ తీవ్రంగా ఖండించారు . అనేక దశాబ్దాలుగా ప్రారంభమైన తెలుగు గంగా, గాలేరు, నగరి, హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టులకు మెట్ట ప్రాంతాలకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తిగా అవసరమైన నిధులు కేటాయించకపోవడం వెనుకబడిన ప్రాంతాల పట్ల ప్రభుత్వ వైఖరి ఏమిటన్నది తెలియజేస్తుందని అన్నారు. నేటికి వ్యవసాయం మీద ఆధారపడిన 60 శాతం మంది ప్రజల ప్రయోజనాలకు తిలోదకాలు ఇవ్వడం గా పేర్కొన్నారు. మెట్ట ప్రాంతంలో ఉన్న మేధావులు, ప్రజాసంఘాలు, రైతు సంఘాలు ప్రభుత్వాన్ని అనేక పర్యాయాలు డిమాండ్ చేసిన విధంగా, సాగునీటి ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్లో కనీసం 10 శాతం నిధులు అయినా కేటాయించి, రాబోవు మూడు నాలుగు సంవత్సరాల లో పూర్తి చేయాలని కోరిన కోరికను పెడచెవిన పెట్టడం అప్రజాస్వామీ కమని ఆయన అన్నారు . విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది, అయినా కానీ రాష్ట్ర ప్రభుత్వం దాన్ని తలకెత్తుకుని దానికి బడ్జెట్లో నిధులను కేటాయించడం అనేది మసి పూసి మారేడు కాయ చేయడమేనని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు గతంలో పాత పనులు చేసిన కాంట్రాక్టర్లకు ఇవ్వడానికే సరిపోతాయని ఆయన అన్నారు. ముఖ్యంగా ఉదయగిరి, కనిగిరి, పొదిలి, దర్శి, మార్కాపురం మొదలైన ప్రాంతాలు అనాదిగా నిర్లక్ష్యానికి నిరాదరణకు గురై ఇక్కడ ప్రజలు వ్యవసాయం లేక పొట్ట చేత పట్టుకుని వలసలు వెళ్లి బ్రతికే పరిస్థితి ఉందని, ఇప్పటికీ ఈ బడ్జెట్లో వెలుగొండ ప్రాజెక్టుకు కనీసం నిధులను విడుదల చేయకుండా ఈ ప్రాంత ప్రజలకు తీవ్రమైన ద్రోహం చేశారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని వ్యవసాయ రంగానికి, సాగునీటి ప్రాజెక్టులకు, వెలుగొండ ప్రాజెక్టు, సోమశిల హై లెవెల్ కెనాల్ కు కనీస నిధులను కేటాయించి బడ్జెట్లో అవసరమైన సవరణలు చేసి ఈ ప్రాజెక్టు మెట్ట ప్రాంతాల్లో ఉన్న వెలుగొండ ప్రాజెక్టు సోమశిల హై లెవెల్ కెనాల్కు తక్షణమే నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక పెద్ద ఎత్తున కలిసి వచ్చే వారందరిని కలుపుకొని ఆందోళన చేపట్టాల్సి వస్తుందని డాక్టర్ మాదాల శ్యాంప్రసాద్ తెలిపారు . వీరితోపాటు జన విజ్ఞాన వేదిక నాయకులు దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కార్యదర్శి పి.వి రమణయ్య, సామాజిక విశ్లేషకులు బసిరెడ్డి, మాలకొండయ్య, రైతు పోరాట వేదిక నాయకులు ఆదినారాయణ, చిరంజీవి, రాఘవ, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోసాని పై వ్యక్తిగత కక్షలు లేవు

**మా నాయకుడు పవన్ కళ్యాణ్ దూషిస్తే ఉపేక్షించబోమన్న- జోగినేని మని**

**రైల్వే కోడూరు మార్చి 01 సూర్య న్యూస్** ఓబులవారిపల్లి మండలం చెన్నరాజుపాడు గ్రామానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు జోగినేని మణి పోసాని కృష్ణ



మురళి అరెస్టుపై స్పందించారు జోగినేని మణి మాట్లాడుతూ వైసీపీ మాజీ నాయకుడు సినీ నటుడు పోసాని కృష్ణమురళి గత ప్రభుత్వంలో అదేపనిగా మైకులు కనిపిస్తే ఊగిపోతూ మా దైవం మా అభిమాని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ పై చాలా అవమానకరంగా నీచంగా గతంలో అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం మమ్మల్ని ఎంతగానో బాధించింది పోసాని కృష్ణ మురళి పై వ్యక్తిగతంగా ఎటువంటి కక్షలు లేవని జోగినేనీ మనీ స్పష్టం చేశారు ఈ సంఘటనపై గత ప్రభుత్వంలోనే నేను ఎన్నోసార్లు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకున్న పాపాన పోలేదు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంబంధిత అధికారులతో మాట్లాడి పోసాని మాట్లాడిన తీరును చూపుతూ ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానన్నారు.ఎటువంటి తప్పులు చేయని వారిని నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకులైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను నోటికి వచ్చినట్టు మాట్లాడితే ఫలితం ఇదేవిధంగా ఉంటుందని చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలియజేశారు.

# బడ్జెట్లో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయింపులు అన్యాయం

**వైయస్సార్ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్**

**అనంతపురం మార్చి 01 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్లో విద్యాభివృద్ధికి పెద్దపీట వేయలేదని వైయస్సార్ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేసారు. అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అరకొర కేటాయింపులు చేయడం అన్యాయమని కేవలం 9.86% మాత్రమే బడ్జెట్లో కేటాయించడం ఏమిటని కొఠారి కమీషన్ చోపినట్టు ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి 25% నిధులు కేటాయించాలని విద్యార్థులని మరియు వారి తల్లిదండ్రులను కూటమి ప్రభుత్వం వంచించారని ఇది విద్యావ్యవస్థని దగా చేసే బడ్జెట్ గా ఉన్నదని నాడు-నేడు 2 వ దశలో పూర్తి చేయవలసిన తరగతి గదులు అనేకం ఉన్నాయని వీటి గురించి బడ్జెట్ లో ఎక్కడ ప్రస్తావన లేదని రాబోవు విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిస్తామని చెబుతున్న మోడల్ ప్రైమరీ స్కూల్స్ కి కావలసిన తరగతి గదులు, వసతుల కోసం బడ్జెట్ లో ఎలాంటి నిధులు కేటాయించలేదని అయన తెలియజేసారు. ఇవన్నీ చూస్తే విద్యారంగ బాధ్యత నుంచి ప్రభుత్వం వైదొలగుతున్నదనే భావన తేటతెల్లం అవుతుందని తల్లులకి ఇవ్వవలసిన తల్లికి వందనం కేవలం 9,407 కోట్లతో ప్రతిపాదనలు చేసి కూటమి ప్రభుత్వం తల్లులను మోసం చేసిందని ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15000 చొప్పున ఇస్తామని చంద్రబాబు



నాయుడు ఎన్నికల్లో హామీ ఇచ్చారని ఇప్పుడు బడ్జెట్లో కోత విధించి 84 లక్షల మంది తల్లులను మోసం చేశారని గత విద్యా సంవత్సరంలో ఇవ్వవలసిన తల్లికి వందనం పై కనీస ప్రస్తావన లేదని ప్రతినెల 3000 నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీ పైన మొండి చేయి చూపారని ఇలా విద్యారంగానికి నిధులు అరకొర కేటాయిస్తే గత ప్రభుత్వం అందించిన అత్యున్నతమైన విద్యావ్యవస్థని ప్రస్తుత కూటమి ప్రభుత్వం 20 సంవత్సరాల వెనుకకి నెట్టే ప్రయత్నం చేస్తున్నది అని కూటమి ప్రభుత్వ తీరుపై ఆయన మండిపడ్డారు.

## రైల్వే కోడూర్ ఎంపీడీవో కార్యాలయంలో....

# సర్వసభ్య సమావేశం

**రైల్వే కోడూరు మార్చి01 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు ఎంపీడీవో కార్యాలయం నందు శనివారం మధ్యాహ్నం జరిగింది సర్వసభ్య సమావేశ్యం నిర్వహించడం జరిగింది. ఈ






సమావేశంలో ముఖ్య అతిథులు గా మండలాధ్యక్షురాలు భవాని జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ డి ఎల్ డి వో రాజంపేట ఎం నారాయణ మూర్తి వైస్ ఎంపీపీ దుర్గారెడ్డి పాల్గొన్నారు. రైల్వే కోడూరు ఎంపీడీవో నాగార్జున ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఎంజీఆర్ ఈజీఎస్ హౌసింగ్ మొదలగు వాటిపై చర్చ నిర్వహించారు కార్యక్రమంలో డి ఈ ఈ బాల నరసింహులు మాట్లాడుతూ 49 సిమెంటు రోడ్ల మంజూరు కాగా పై రెండు సకాలంలో పూర్తి చేశారని పంచాయతీరాజ్ తెలిపారు వీటికి వీటికి ఐదు కోట్ల 9 లక్షల రూపాయలు మంజూరు కాగా అయినవి రెండు కోట్ల 90 లక్షల బిల్లులు చెల్లించడం జరిగిందన్నారు మిగిలిన రెండు కోట్ల 19 లక్షల రూపాయలు త్వరలోనే చేయడం జరుగుతుందన్నారు అనంతరం ఎంపీడీవో నాగార్జున మాట్లాడుతూ 781 ప్రధానమంత్రి ఆవాస యోజన గృహ నిర్మాణ పథకం కింద హాలు మంజూరయ్యాయని సకాలంలో వాటిని పూర్తి చేసి రిపోర్ట్ అందజేయాలని హౌసింగ్ ఏఈ లకి ఆదేశించారు ఈ కార్యక్రమంలో మైసూరు వారి పల్లె సర్పంచ్ కారు మంచి సంయుక్త ఉప సర్పంచ్ తోట శివ సాయి సర్పంచ్ సంగం అధ్యక్షులు హరికృష్ణ ఉపాధ్యక్షులు మన దారా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## గత రెండు రోజులుగా భాష్యం స్కూల్ నందు

# విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు

**దేవరపల్లి మార్చి01 సూర్య న్యూస్** రెండు రోజులపాటు దేవరపల్లి భాష్యం స్కూల్ నందు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు







ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భం గా భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి.పేరయ్య నాయుడు మాట్లాడుతూ దేశ ప్రగతిని ప్రపంచగతిని మార్చగలిగే ప్రభలమైన శక్తి శాస్త్ర సాంకేతిక రంగాలకు శాస్త్రవేత్తలకు ఉందని, ఆదిశగా విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేవిధంగా విద్యార్థులచే సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహస్తున్నామని అన్నారు.భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి సాధించిన ఆసియాకు చెందిన మొదటివ్యక్తి సర్. సి.వి. రామన్ భారతీయుడు కావడం మనకు గర్వకారణమని,సింధు, స్వర్ణ మాధురి తదితర ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ కి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన: జిల్లా ఎస్పీ



**మంత్రాలయం మార్చి 01సూర్య న్యూస్** శ్రీ రాఘవేంద్ర స్వామి దేవస్థానం పర్యటనలో భాగంగా రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్,ఆర్టీజీ శాఖా మంత్రి వర్యులు నారా లోకేష్ శనివారం ఉదయం మంత్రాలయం కు విచ్చేశారు. వారికి కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మంత్రివర్యులకు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.


## శ్రీ రాఘవేంద్రు స్వామి 404 వ

# పట్టాభిషేక మహోత్సవం

**ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్**

**మంత్రాలయం మార్చి 01 సూర్య న్యూస్** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో రాఘవేంద్రస్వామి పట్టాభిషేక మహోత్సవం కు ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.కనుల పండుగగా శ్రీ రాఘవేంద్రు స్వామి 404 వ పట్టాభిషేక మహోత్సవం , శనివారం శ్రీ గురు వైభవోత్సవాలను పురస్కరించుకుని మొదటి రోజు 404 వ రాఘవేంద్రస్వామి పట్టాభిషేక మహోత్సవంలో స్థానిక శ్రీ మఠం ఆవరణంలోని ఊయల మంధపంలో పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రస్వామి వారి పాదుకలను స్వర్ణ పీఠం పై ఉంచి రత్నాలు, ముత్యాలు పుష్పాలతో అర్చించి పుష్పాభిషేకంతో పూజించి వింధ్యామరలతో విసరి మంగళారతి చేశారు. అంతకు ముందు రాఘవేంద్రుని మూల బృందావనాన్ని నిర్మాల్యం చేసి తులసి అర్చనతో పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం బృందావనాన్ని స్వర్ణ కవచాలతో పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూల మాలలు వేసి అందంగా అలంకరించారు. పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రస్వామి ఆరాధ్య దైవమైన మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాఘవేంద్రుని బృందావనాన్ని దర్శించుకొని నైవేద్య సమర్పణలో మంగళ హారతులు ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఈ మఠం సిబ్బంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.










## గిరిజన కాలనీలలో మెడికల్ క్యాంపులు నిర్వహించండి

**సేవకు మారుపేరు సింహపురి వైద్య సేవా సమితి**

**ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వీడండి - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**కొడవలూరు మార్చి01 సూర్య న్యూస్** మండలం లో రాజుపాళెం గ్రామంలో సింహపురి వైద్య సేవా సమితి ఆధ్వర్యంలో జయభారత్ హాస్పిటల్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని కోరారు. సమాజంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, మరియు ఒత్తిడి వల్ల వచ్చే అనారోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా వుండాలని కోరారు. సింహపురి వైద్య సేవా సమితి ఆధ్వర్యంలో జయభారత్ హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. మెడికల్ క్యాంప్ ద్వారా కిడ్నీ, కళ్ళు, కీళ్ళు, ఎముకల వ్యాధులకు ఉచితంగా వైద్యం సేవలు అందిస్తున్న జయభారత్ వైద్య సిబ్బందిని ఆమె అభినందిస్తున్నాను. మారుమూల ఎస్సి, ఎస్టీ, కాలనీలకు జయభారత్ వైద్య సేవలు విస్తరించాలని ఆమె ఆకాంక్షించారు. అవసరమైతే టిడిపి స్థానిక నాయకుల సేవలు వినియోగించుకోవాలని సింహపురి వైద్య సేవా సమితి పెద్దలకు సూచించారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో స్థానిక నాయకుల కీలకమన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తనయులు డాక్టర్ అర్జున్ రెడ్డి మాట్లాడుతూ చికిత్స కన్నా వ్యాధి నిర్ధారణ ముఖ్యమన్నారు. అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్ ను సంప్రదించాలని ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం తగదన్నారు. ఈ కార్యక్రమంలో సింహపురి వైద్య సేవా సమితి ట్రస్టీ డాక్టర్ ఎ వి సుబ్రహ్మణ్యం, జివి కృష్ణారెడ్డి, హరికుమార్ రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, ముంగమూరు చైతన్య రెడ్డి మరియు జయభారత్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






# గౌరవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన అధికారులు,గ్రామస్తులు, రైతులు**

**కావలి మార్చి01 సూర్య న్యూస్ :** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో కావలి కూటమి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ధాన్యం కొనుగోల కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు.ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయనకు పలువురు పుష్పగుచ్చాలతో శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేస్తాం అని చెప్పారు.రైతు నుండి రైస్ మిల్లర్ దాకా అందరికీ అందుబాటులో ఉంటాయి అని తెలిపారు. రైతు దళాన్ని నమ్మొద్దు ప్రభుత్వం కొనుగోలు కేంద్రంలోని ధాన్యం అమ్మకాలు చెయ్యాలని కోరారు.రైస్ మిల్లర్ దగ్గర సరైన పత్రం తీసుకుంటేనే ధాన్యం ప్రభుత్వానికి చేరినట్టు అని తెలిపారు.వారం రోజుల్లో నగదు మీ



ఎకౌంటుకు రావాలంటే ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని చెప్పారు.కావలి టీడీపీ కార్యాలయంలో రైతులకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ అవసరం వచ్చిన ప్రత్యేక టోల్



ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నారు అని చెప్పారు.

### చొండూరువాండ్లపల్లి లోని శ్రీ ఆంజనేయ స్వామి

# ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**గోరంట్ల మార్చి 01 సూర్య న్యూస్** మండలం లోని కమ్మవారిపల్లి పంచాయతీ పరిధిలోని చొండూరు వాండ్లపల్లి లో శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి స్వర్గీయ చోండూరి



నారాయణమ్మ జ్ఞాపకార్థం కుమారుడు చొండూరు బాలాజీ, మరియు డ్యాన్స్ కుటుంబ సభ్యులు 41 అడుగుల ధ్వజస్తంభం దేవస్థానానికి విరాళంగా ఇచ్చారు, శనివారం ధ్వజస్తంభ ప్రతి ష్టాపన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేకపూజా కార్యక్రమాల లో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారధి హాజరయ్యారు,అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప,మండల ప్రధాన కార్యదర్శి ఆశ్వర్థ రెడ్డి,గంగి రెడ్డి ,నీలకంఠ రెడ్డి,ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, చుండూరు రంగప్ప,రామచంద్ర రెడ్డి,రవి మోహన్ ,వెంకట రంగా రెడ్డి,నరేంద్ర రాయల్, కురుబ మల్లికార్జున,లక్ష్మీ నరసు, ఫిరోజ్ అహ్మద్,అవినాష్,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు

## భార్గవ్ రాయల్ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్

**సి.బెళగల్ మార్చి 01 సూర్య న్యూస్** మండలంలోని భార్గవ్ రాయల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్లో నర్సరీ నుండి 8వ





తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభలో చంద్రయాన్ 3, గాలి కాలుష్యం, వాటర్ ప్యూరిఫైయర్, సోలార్ సిస్టం, గడియారాలు, వివిధ రకాల నేలలు, కొండలు, పర్వతాలు, గుండె పని చేసే విధానం, రక్త ప్రసరణ, డ్రిప్ సిస్టం, విత్తనాలు, కూలరు, వివిధ రకాలు ఎగ్జిబిషన్లో కనపరిచారు. భార్గవ్ రాయల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నిర్వాహకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా పాఠశాలను విద్యార్థులు ఇంత చక్కటి ప్రదర్శనలు చేసినందుకు చాలా సంతోషంగా ఉందని, మా పాఠశాల యొక్క ధ్యేయం పిల్లల యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు చేయడం ద్వారా పిల్లలు మానసిక,శారీరక ప్రయోగాత్మక ప్రతిభను మెరుగుపరచడమే మా లక్ష్యమని తెలియజేశారు.

### రాజానగరం ఆదికవి నన్నయలో

# ఘనంగా సవిస్కర్ ఫెస్ట్

**తూర్పుగోదావరి/ రాజానగరం ఫిబ్రవరి 01 సూర్య న్యూస్ :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్







మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో స్టేట్ లెవెల్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ ఫెస్ట్ సవిస్కర్ 2025 ను ఘనంగా నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలల నుండి ఎనిమిది వందల మంది విద్యార్థిని విద్యార్థులు ఈ ఫెస్ట్ కు హాజరయ్యారు. శనివారం యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన సవిష్కర్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ, ఎల్.ఐ.సి. సీనియర్ డివిజనల్ మేనేజర్ కె. సంధ్యారాణి, గెయిల్ ఇండియా లిమిటెడ్ రాజమండ్రి హెచ్.ఆర్. మేనేజర్ వై.వి.ఎస్.మూర్తి, విభాగాధిపతి డా.ఎన్.ఉదయభాస్కర్ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రోగ్రామ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఫస్ట్ మేనేజ్మెంట్ ఇంట్లో అమ్మ దగ్గర నుండి నేర్చుకోవాలన్నారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించడానికి, వారి నిర్వహణ నైపుణ్యాలను పదును పెట్టడానికి మరియు బికామర్స్ మరియు మేనేజ్మెంట్ యొక్క భవిష్యత్తును రూపొందించే అర్థవంతమైన చర్చలలో పాల్గొనడానికి ఇటువంటి ఫెస్ట్ లు వేదిక అవుతాయన్నారు. వ్యాపార ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతోంది, డిజిటల్ పరివర్తన, స్థిరత్వం మరియు ఆర్థిక అంతరాయాలు సంస్థలు పనిచేసే విధానాన్ని మారుస్తున్నాయన్నారు.గెయిల్ ఇండియ లిమిటెడ్ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబులిటీ ప్రోగ్రామ్స్ గురించి వివరించారు. మారుమూల గిరిజన ప్రాంతం నుండి వచ్చి 19 భాషలకు లిపి వ్రాసిన వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ విద్యార్థులంతా రోల్ మోడల్ గా తీసుకోవాలని తెలియజేశారు.

### ఆలూరు నియోజకవర్గానికి

# తాగు నీటి సమస్య పరిష్కరిస్తాం

**: తెదేపా ఇంచార్జి వీరభద్ర గౌడ్**

**ఆలూరు మార్చి 01 సూర్య న్యూస్ :** నియోజకవర్గ ప్రజలకు వేసవి కాలంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని వీరభద్ర గౌడ్ అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ



కార్యాలయంలో పార్టీ ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి కురుకుంద గ్రామానికి చెందిన ప్రజలు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ కు తమ గ్రామానికి తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని నీటి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ నీటి సమస్య ఒక గ్రామ సమస్య కాదని నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో నీటి సమస్య కొరత ఉందని శాశ్వత పరిష్కారం కోసం నివేదికను తయారు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అందించామని నీటి సమస్య ఒక వేదవతి రిజర్వాయర్ ద్వారానే పరిష్కారం అవుతుందని త్వరలోనే వేదవతి రిజర్వాయర్ పనుల ప్రారంభిస్తామని తాత్కాలికంగా నియోజకవర్గంలో నీటి కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్ అశోక్ యాదవ్, తెలుగు యువత అధికార ప్రతినిధి అటికేలగుండు సురేంద్ర, కొమ్ము రాజు, రమేష్,మీసేవ రాము, ఆంజనేయ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### ఓపెన్ ఇంటర్ పరీక్ష కేంద్రాలలో మాస్ క్యాంపింగ్ లేకుండా

# పకడ్బందీగా పరీక్షలు నిర్వహణ చేపట్టాలి: ఎస్ ఫ్ ఐ నాయకులు

**హిందూపురం మార్చి01 సూర్య న్యూస్** పట్టణంలోని సి ఐ టి యు కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ముఖ్యనాయకులు సమావేశం జరిగింది. ఓపెన్ ఇంటర్ పరీక్షలలోచూసి రాతలను అరికట్టాలి అని ఎస్ ఫ్ ఐ నాయకులు పేర్కొన్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు బాబావలి హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు బాబావలి మాట్లాడుతూ శనివారం నుంచి ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమైనవి ఈ పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు తాగడానికి నీరు.గదులలో వెలుతురు ఉండే విధంగా లైట్లు అదేవిధంగా ఇతర సౌకర్యాలు కూడా విద్యార్థులకు కల్పించాలని కోరారు,విద్యార్థుల పరీక్ష సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బడి బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. ఓపెన్ ఇంటర్



పరీక్షలు కూడా హిందూపురం పట్టణంలో జరుగుతున్నాయి ఓపెన్ విద్యార్థుల వద్ద నుండి వేల రూపాయలు డబ్బులు వసూలు చేయడమే కాకుండా పరీక్ష కేంద్రాల్లో మాస్ క్యాంపెయిన్ పేరుతో అనవసరంగా విద్యార్థుల వద్ద నుండి డబ్బు వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నారు ఆ విధంగా విద్యార్థుల దగ్గర్నుండి డబ్బు వసూలు చేసిన కోఆర్డినేటర్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు భగత్,నందీష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాయిరాం, రాజు, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు రాజేష్, సుహేల్,విగ్నేష్, చక్రి, తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల బాలుర పాఠశాలకు...

# ఆర్వో వాటర్ ప్లాంట్ వితరణ

**హిందూపురం మార్చి01సూర్య న్యూస్** గగన్ మహల్ ట్రస్టు వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు ,ప్రముఖ న్యాయవాది జే ప్రతాప రెడ్డి ఆధ్వర్యంలో జార్జి అలెగ్జాండర్ ఎండి ముత్తూట్ ఫైనాన్స్ కొచ్చిన్ఆర్థిక సహాయం తో కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ తో ఆర్వో వాటర్ ప్లాంట్ ను మలుగురు బాలుర గురుకుల పాఠ శాలకు మంజూరు చేసినారు. హిందూపూరం మండలంలో మల గూరు లో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం (బాలురు) 1000 లీటర్స్ ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఆర్వో వాటర్ ప్లాంట్ లను రిబ్బన్ కటింగ్ చేసి జే ప్రతాప రెడ్డి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ రీజినల్ డైరెక్టర్ ఎస్ఎంఎన్ స్వామి, ముత్తుట్ ఫైనాన్స్ మేనేజర్ రమేష్ , ప్రిన్సిపాల్ జి. సుజాత , మరియు వైస్ ప్రిన్సిపాల్ బి.వి రమణ బాబు సూపరిండెంట్ ఎం ఆనంద్ పాఠశాల సిబ్బంది పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

**ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహణ**

**నెల్లూరు మార్చి 01 సూర్య న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సర వార్షిక పరీక్షలు కట్టుదిట్టమైన భద్రత నడుమ నెల్లూరు జిల్లాలోని పలు ప్రాంతాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. నెల్లూరు జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నారాయణ జూనియర్ కాలేజీ, డీకే డబ్ల్యూ కళాశాల సర్వోదయ కళాశాల నారాయణ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం నుంచి పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు తమ హాల్ టికెట్లు చేతన





బట్టి పరీక్షా కేంద్రాల వద్ద తమ హాల్ టికెట్ నెంబర్ను పరిశీంచుకుంటూ వారి వారి కేటాయించిన సీట్లలో కూర్చొని పరీక్ష రాశారు. నేటి నుండి మార్చ్ 20 తారీఖున వరకు ఇంటర్ మొదటి మరియు రెండో సంవత్సర పరీక్షలు నిర్వహించనున్నారు... ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా పరీక్షలు సజావుగా విద్యార్థులు రాసుకొని తమ ఇళ్లకు చేరుకునే విధంగా అన్ని ఏర్పాట్లను అధికారులు చేసినట్టు తెలుస్తుంది . మార్చి రెండో తారీఖున ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్ష జరగనున్నది.

# ఎమ్మార్పీఎస్ అమరవీరులకు ఘన నివాళులు

**హిందూపురం మార్చి 01 సూర్య న్యూస్** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ కోసం 30



సంవత్సరాల మాదిగ దండోరా ఉద్యమ చరిత్రలో అనేక పోరాటాలు , ఉద్యమాలు చేయడమే కాకుండా జాతి స్వప్రయోజనాలైన ఎస్సీ వర్గీకరణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి, అసువులు బాసిన ఎమ్మార్పీఎస్ అమర వీరులకు, హిందూపురం ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటి ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో దండోరా ఉద్యమంలో వారు పోషించిన క్రియాశీలక పాత్రను, వారి పోరాట పటిమను, ఉద్యమ స్ఫూర్తిని, వారి ప్రాణ త్యాగాలను స్మరించుకొని, నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సతీష్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఆంజినేయులు, పార్లమెంట్ అధ్యక్షులు ఆనంద్, తాలూకా ఉపాధ్యక్షులు శ్రీరాములు, రామ్మూర్తి, టౌన్ ప్రెసిడెంట్ నరసింహులు, రూరల్ ఇంచార్జ్ నాగార్జున, ఎం ఈ ఎఫ్ నాయకులు బండారు శంకర్, టైలర్ గంగాధర్, విక్కి, కొట్నూర్ రాజు, రామ్ చిరంజీవి, ప్రేమ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలి

**తడి చెత్త పొడి చెత్త వేరు చేయాలి: జిల్లా పంచాయతీ అధికారి శాంతామణి**

**గోపాలపురం మార్చి 01 సూర్య న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యవంతంగా జీవించాలని, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి శాంతా మణి తెలిపారు.బీమండలం శనివారం వెళ్ల చింతలగూడెం, చిట్యాల గ్రామాలలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి శాంతమణి పర్యటించారు. ముందుగా గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసిఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్త



సేకరణపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం శాంతామణి మాట్లాడుతూతడి పొడి చెత్త వేరువేరు డబ్బాలలో ఉంచుకోవాలని, పారిశుధ్య కార్మికులు ఇంటికి వచ్చిన వెంటనే వారికి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా అందించాలని అన్నారు.ప్రజల్లో పరిసరాలు పరిశుభ్రత, పై ముందుగా ప్రజల్లోచైతన్యం రావాలని, అన్నారు. తడి చెత్త పొడి చెత్త పై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు తమ యొక్క ఇళ్లల్లో గ్రీన్ అంబాసిడర్ కు చెత్తను తడి, పొడి నీ వేరుచేసి ఇవ్వాలని, చెత్త నుండి సంపద సృష్టించడం పై ప్రజలకు పలు సూచనలు తెలిపారు.ఆమె వెంట డిఎల్పిఓ వై.అమ్మాజీ, ఎంపీడీవో బి ఎస్ ఎస్ శ్రీనివాసరావు,గోళ్ల దండియ్య,పంచాయతీ సెక్రెటరీ వై అలేఖ్య సువర్చల పాల్గొన్నారు.

### మొదటి రోజు ఇంటర్మీడియట్ పరీక్షకు

# 29 మంది విద్యార్థులు గైర్హాజర్

**గోపాలపురం మార్చి 01 సూర్య న్యూస్:** మండలంలో శ్రీ గౌతమి జూనియర్ కళాశాల లో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా జరిగాయి. శనివారం నుండి ఈ నెల 15వ తేదీ తో ముగియనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని, సెంటర్ చీఫ్ సూపర్నెం



ట్ కే ఎం కే ఆర్ కుమారస్వామి తెలిపారు.మండలంలో రెండు పరీక్షా కేంద్రాలకు అనుమతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలలో మొదటి రోజు 309 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా ,296 మంది విద్యార్థులు హాజరయ్యారు 13 మంది గైరు హాజరైనట్లు సీఎస్ తెలిపారు. శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 287 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా వారిలో 271 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 16 మంది విద్యార్థులు గైరు హాజరైనట్టు సెంటర్ చీఫ్ సూపరి%శీ%డెంట్ కే.ఎం.కె. ఆర్ కుమార స్వామి, డి.ఓ డి. రాజు లు తెలిపారు.

# మహిళలకు నూతన వస్త్రాలు పంపిణీ

**హిందూపురం మార్చి 01 సూర్య న్యూస్** పవిత్ర రంజాన్ పండగ ఉపవాస దీక్షలను దృష్టిలోఉంచుకొని ముందస్తుగాముస్లిం మహిళలకు నూతన ఓణీలు పంపిణీ చేసి తన అభిమానాన్ని చాటు కున్న12 వార్డ్ కౌన్సిలర్ రహమత్ బీ,ఈ సంద ర్భంగా హిందూ ముస్లి మ్స్ పండుగల తారత మ్యం లేకుండా అన్ని కార్యక్రమాలలో పాల్గొన డం వారికిచేతనైన సహా యం చేయడం కౌన్సిలర్ కు మాములు విషయమే



, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు తోడు తన వంతు నిరుపేదలకు తనున్నానంటూ భరోసా ఇస్తూ సహాయం చేస్తుంటారు,అందులో భాగంగానే ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ ఉపవాస దీక్షలకు తన వంతు సహాయం చేయాలని ఉద్దేశంతో 250 మంది ముస్లిం మహిళలకు నూతన ఓణీలు పంపిణీ చేశారు, ఇదేవిధంగా రంజాన్ పండుగకు నిరుపేదలైనటువంటి ముస్లింలకు ధన వస్త్ర రూపేనా సహాయం చేయడానికి కౌన్సిలర్ సన్నద్ధమవుతుంది, కౌన్సిలర్ చేస్తున్న సేవలకు పలువురు అభినందిస్తూ ఆమెకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**హిందూపురం మార్చి01సూర్య న్యూస్** బేటి బచావో బేటి పడావో ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు మార్చి ఒకటి నుంచి 8 వరకు 2025థీమ్-మహిళలు , బాలికలందరికీ హక్కులు సమానత్వం - సాధికారత హిందూపురం ఐసిడిఎస్ పరిధిలోని హిందూపురం రూరల్ మండలంలోని కె. బసవనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సిడిపిఓ ఆదేశాలు మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా శనివారం భేటీ బచావో బేటి పడావో భాగంగా ఐసిడిఎస్ మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్యశాఖ కలిసి ఈ



కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మూడు నెలల లోపు ఆడపిల్లలను కాన్పు అయిన 10మంది తల్లులతో మొక్కలను నాటించారు. మహిళలకు సంబంధించిన అరాచకాలు ,హక్కులు చట్టాలు ఆడపిల్లల భద్రత గురించి తల్లులకు అవగాహన కల్పించారు, మహిళలు కిషోర్ బాలికలకు మానవహారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ కే .శాంతి ,మెడికల్ ఆఫీసర్స్ షీఫా సుల్తానా, జయంత్, షకీలా భాను, సిహెచ్ఓ ఈశ్వరమ్మ ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు జయమ్మ, సరస్వతి, అనిత , అంగన్వాడీ కార్యకర్తలు, బాలింతలు , కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతా లోపం.. ప్రజలకు శాపం..!

**రహదారిపై పలుచగా చల్లిన ఎర్రమట్టి..!**

**నాసిరకం పనులపై అధికారుల పర్యవేక్షణ కరువు..?**

**ఏ నిధులో, ఏమి రోడ్డు ఏమిటో నాకు తెలియదు అంటున్న మున్సిపల్ కమిషనర్**

**మణుగూరు మార్చి 01 సూర్య న్యూస్ :** మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోట్లాది రూపాయలు వెచ్చించి ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు చేపడుతుంటే



నాణ్యత లోపం కారణంగా ప్రజలకు శాపాలుగా మారుతున్నాయి. మండలం లోని అన్ని ఏరియాలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ నాళాలతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. సంబంధించిన ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల అత్యాశ ప్రజలకు శాపంగా మారుతుంది. కోట్లాది రూపాయలు వెచ్చించి చేపడుతున్న సీసీ, బీటీ రహదార్లు, మట్టి రోడ్లు నాణ్యతా లోపంతో మట్టి కొట్టుకు పోతున్నాయి. వేసిన కొద్ది రోజులకే పాడై పోతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ నగర్, శివలింగాపురం ఏరియాలో వేసిన మట్టి రోడ్లలో నాణ్యత లోపిస్తున్న ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లకు కొమ్ముకాయడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**నాసిరకంగా రోడ్లు..** మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్, శివలింగాపురంలోని కొన్ని ఏరియాల్లో చినుకు పడితే రహదారులు చిత్తడిగా మారతాయి. అలాంటి రహదారులు గుంతలమయం కావడంతో ఎర్రమట్టి తీసుకువచ్చి రహదారిపై పలుచగా చల్లి మమ అనిపించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ పనులను చేపట్టిన కాంట్రాక్టర్లు సరైన నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టారీతిగా పనులు కొనసాగిస్తున్నట్లు గత కొంతకాలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీసీ రోడ్లను వేయాల్సిన పరిమాణంలో వేయకుండా, సిమెంట్, కాంక్రీట్, ఇసుక సరైన పరిమాణంలో వాడకుండా సీసీ రోడ్లను వేస్తున్నారని, సిమెంట్ కు బదులు ఎక్కువగా రాక్ డస్ట్ ను వాడుతున్నారని చాలా విమర్శలు ఉన్నాయి. ఇవన్నీ తెలిసినా ఇంజనీరింగ్ అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. రోడ్లు వేసే సమయంలో ఆ వైపుకు కూడా వెళ్లకుండా గుత్తేదారుల ఇష్టానికి వదిలేస్తున్నారు.

**పర్యవేక్షణ కరువు..** రోడ్లు వేసేటప్పుడు కిందిస్థాయి సిబ్బందికి వదిలేస్తున్న ఇంజనీర్లు ఆ తర్వాత కూడా నాణ్యత ప్రమాణాల పర్యవేక్షణకు కూడా వెళ్లడం లేదని తెలుస్తుంది. దీంతో గుత్తేదారులు ఆడిందే ఆట పాడిందే పాటగా మారిపోయిందని, అటు అధికారులు కూడా ఆమ్యామ్యాలకు అలవాటు పడి చోద్యం చూస్తున్నారని, తమను అడిగేవారు ఎవరు అన్న రీతిలో వ్యవహరిస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. రోడ్లు వేసిన తర్వాత నాణ్యతా పరీక్షలు నిర్వహించి, మెజర్మెంట్ చేసి బిల్లులు చెల్లించాలి కానీ మణుగూరు మండలం, మున్సిపాలిటీ ఏరియాలో అవేమీ పట్టించుకోవడం లేదని ఇంజనీర్లు ఎంబీలు క్లియర్ చేసి బిల్లులు చెల్లిస్తున్నారని సమాచారం.

**మణుగూరు మున్సిపల్ కమిషనర్ టి. ప్రసాదరావు వివరణ**

మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావుని ఎర్రమట్టి పలుచగా చల్లారని వివరణ అడుగగా దాని గురించి నా దృష్టికి రాలేదు. అవి గ్రావెల్, సీసీ రహదారులన్న విషయం కూడా నాకు పూర్తిగా తెలియదు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున దానిపై దృష్టి పెట్టలేదని సమాధానమిచ్చారు.

## పంచాయితీలలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్




**చగల్లు మార్చి 01 సూర్య న్యూస్** కొవ్వూరు అసెంబ్లీ పరిది లో ఉన్న చాగల్లు మండలంలోని గల 13 గ్రామ పంచాయతీలలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ శనివారం నిర్వహించినట్లు ఎంపిడివో శ్రీ దేవి తెలిపారు ఈ సందర్భంగా మండల పరిధిలోని గల 13 గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు తెల్లవారుజామున 5: 30 ని నుండి, వారి యొక్క క్లాప్ మిత్రాలు ద్వారా, ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి గ్రామంలోని చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రమునకు తరలించారు .

## విద్య తో పాటు విలువలు...
# పెంపొందించుకోవాలి : జయన్న

**గుంతకల్లు మార్చి 01 సూర్య న్యూస్** విద్యార్థులు విద్య తో పాటు విలువలు పెంపొందించుకోవాలని గుంతకల్లు పట్టణం యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్




టి.జయన్న తెలిపారు.ఉరవకొండ లో శ్రీ సాయి ట్యుటోరియల్స్ లో విద్యార్థులకు సరస్వతి పూజ డైరెక్టర్ రాము అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ చిన్న గౌస్,ఎస్.ఐ జనార్ధన్ నాయుడు,%ూాఔ% ఏ.ఎస్.డబ్ల్యు రామ్మోహన్, ఫిషరీస్ ఆఫీసర్ పెద్దబాబు నాయక్ హాజరయ్యారు.అతిథులు మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా అమూల్యమైనది.ప్రతీ ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని ఆ లక్ష్యం వైపు అడుగులు వేయాలని సూచించారు.జయన్న మాట్లాడుతూ ఎవరైతే విద్యార్థి దశ నుంచే కష్టపడి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకుటారో వారు విజేతగా నిలుస్తారు.పదవతరగతి లో అత్యధిక మార్కులు సంపాదించి మీ తల్లి తండ్రులు కు ఉపాధ్యాయులు కు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అతిథులను ఘనంగా సన్మానించి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యస్సీ యస్టీ ఐక్యవేదిక నాయకులు మదు ప్రసాద్, రాజశేఖర్, రామాంజనేయులు, సంస్థ సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గోరంట్ల నాలుగో వార్డులో స్పాస్
# పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

**గోరంట్ల మార్చి 01 సూర్య న్యూస్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతనంగా ప్రవేశపెట్టిన పెన్షన్ల పంపిణీ జీవోలో భాగంగా భర్త మృతి చెందిన నెలకే



భార్యకు నూతన పెన్షన్ ను యధావిధిగా అందించడం జరిగింది,రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవిత ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలోని 4వార్డు సచివాలయం వద్ద గల పి. రంగనాథం మృతి చెందడంతో వెంటనే అతని భార్య పి సరోజమ్మకు శనివారం పించన్ ను అందజేశారు, ఈ కార్య క్రమంలో టిడిపి మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా, మాజీ వార్డు మెంబర్ ఉస్మాన్ ఖాన్, అమానుల్లా, ఫయాజ్ తదితర నాయకులు కార్యదర్శి సౌమ్య,వెల్ఫేర్ అసిస్టెంట్ శిల్పా,అగ్రికల్చర్ గౌతమ్, పాల్గొన్నారు.

## అల్లిపురం డంపింగ్ యార్డ్ లో...
# చెత్త తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టిన మంత్రి

**నెల్లూరు మార్చి 01 సూర్య న్యూస్ :** తొమ్మిదవ డివిజన్ పరిధిలో ఉన్న అల్లిపురం డంపింగ్ యార్డ్ లో చెత్త తొలగింపు కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక శాసన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సర్వేపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, కువ్వారపు బాలాజీ తదితర ముఖ్య నాయకులతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం చెత్త పై పన్ను విధించి చెత్త ప్రభుత్వంగా మిగిలిపోయిందని, ప్రజలపై చెత్త పన్ను విధించి 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మిగిల్చి పోయిందని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటికే 3%శీ% లక్షల టన్నుల చెత్త తొలగించడం జరిగిందని ,మిగిలిన 55 లక్షల టన్నుల చేతను అక్టోబర్ 2 నాటికి పూర్తిగా తొలగిస్తామన్నారు.నేడు అల్లిపురం డంపింగ్ యార్డ్, దొంతాలి డంపింగ్ యార్డ్ లో చెత్త తొలగింపునకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టామన్నారు. రానున్న ఆరు నెలల్లో డంపింగ్ యార్డ్ లో పూర్తిస్థాయి చెత్త తొలగించి గ్రీనరీని ఏర్పాటు చేస్తామన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని






విధంగా గత ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. రాష్ట్రమున్సిపాలిటీల ఆదాయాలను దారి మళ్లించి ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేసిందన్నారు. గత ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘించి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఏప్రిల్ ఒకటి నుంచి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ప్రజలు వివిధ రూపాల్లో కట్టే పన్నులతో ఆయా మున్సిపాలిటీల అభివృద్ధికి కేటాయించడం అభినందనీయమని,ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో స్వచ్ఛభారత్ కింద 2800 కోట్లు నిధులు రాష్ట్రానికి మంజూరైన మ్యాచింగ్ గ్రాంట్స్ కట్టక పోవడంతో నిర్లక్ష్యం చేసిందన్నారు. రోడ్లను శుభ్రపరిచేందుకు 72 స్వీపింగ్ యంత్రాలను కొనుగోలు చేస్తున్నామని, త్వరలో యంత్రాలతో రోడ్లను శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టనున్నామని మంత్రి తెలిపారు.నెల్లూరు నగరాన్ని అభివృద్ధి కి నారాయణ ఎంతో కృషి చేస్తున్నా రన్నారనీ ఎంఎల్ఏ సోమిరెడ్డి చంద్ర మోహన రెడ్డి అన్నారు.తమ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఉండడం మూలంగా ఎంతోమంది అనారోగ్యం పాలవుతున్నారన్నారు ఇదే విషయమై మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ తొలగింపుకు 23.88 కోట్ల తో చర్యలు చేపట్టారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి,మునిసిపల్ కమీషనర్ సూర్యతేజ,పలువురు నాయకులు ,అధికారులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరక్షరహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం

**- మాజీ సర్పంచ్ రాజన్న**

**దేవనకొండ(రూరల్ )మార్చి 01సూర్య న్యూస్** నిరక్షరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ సర్పంచ్ బాటమీద రాజన్న, మాజీ ఉపసర్పంచ్ గిరిపోగు



సత్య రాజు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని తెర్నేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే నిరక్ష రహిత సమాజ నిర్మాణం పై ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. జిల్లా వినియోగదారుల హక్కుల కమిషనర్ నారాయణరెడ్డి సూచనలతో పాఠశాలలో నిరక్షత రహిత సమాజం నిర్మాణంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని ప్రేమతో చూడాలని కుల, మత విభేదాలతో చూడరాదని అందరూ సమానులే అని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, గ్రామ పెద్దలు చిన్న హనుమంతు, దుబ్బ వెంకన్న, రాజు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో
# ఉచిత కంప్యూటర్ శిక్షణ




**ఆలూరు(రూరల్)మార్చి 01 సూర్య న్యూస్** ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆలూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా ఈనెల 20 నుండి ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ అందించడానికి ఏర్పాట్లు చేశారు. 30 సీట్లు మాత్రమే ఉన్న ఈ శిక్షణ కార్యక్రమంలో ఈనెల 20 నుండి కొత్త బ్యాచ్ కు శిక్షణ ప్రారంభమవుతుంది. ఇంటర్, డిగ్రీ, డిప్లొమా పూర్తిచేసిన యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులని, శిక్షణకు ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈనెల 4వతేదీన ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సంస్థ సిబ్బంది తెలిపారు. మరిన్ని వివరాలకు పద్మశాలి ఈరేష్ 9010003132 నంబరును సంప్రదించాలని వారు కోరారు.

## నా డాక్యుమెంట్స్ సరే ముందు నీ ఐడి కార్డు చూపించు

**సీఐకి చుక్కలు చూపించిన సామాన్యుడు**



**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 01 సూర్య న్యూస్** ఏపీలో కొత్త ట్రాఫిక్ రూల్స్ అమల్లోకి రానున్నాయి. ఈ క్రమంలోనే అధికారులు వాహనాలను తరవుగా చెక్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే విజయవాడ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద వాహనాలను తనిఖీలు చేస్తున్న సీఐతో ఓ సామాన్యుడు వాగ్వాదానికి దిగాడు.తన వాహనాన్ని ఆపి డాక్యుమెంట్స్ చూపించాలని సదరు సీఐ కోరగా, ముందు మీ పోలీసు ఐడీ చూపిస్తేనే తాను తన లైసెన్సు చూపిస్తానని వాగ్వాదానికి దిగినట్లు తెలిసింది.ఈ మధ్య దొంగ పోలీసులు ఎక్కువ అయ్యారని సామాన్యుడు తన అనుమానం వ్యక్తం చేయగా..చివరకు చేసేదేమీ లేక సీఐ తన ఐడీ కార్డుని చూపించడంతో ఆ వ్యక్తి కూడా డాక్యుమెంట్స్ చూపించినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

## కే.టీ. యస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాయదుర్గం
# సైన్స్ దినోత్సవం

**రాయదుర్గం మార్చి 0 1 సూర్య న్యూస్** స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.




ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ రఘురామమూర్తి ప్రసంగిస్తూ, ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో సైన్సు లేని మానవ జీవితాన్ని ఊహించలేమని సైన్స్ యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. సర్ సివి రామన్ గారి పరిశోధనలను తెలియజేస్తూ రామన్ ఎఫెక్ట్ ద్వారా ప్రసిద్ధి చెందిన సర్ సివి రామన్ గొప్పదానికి గుర్తుగా సైన్స్ దినోత్సవం నిర్వహించు కుంటామని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల్లో తెలుసుకోవాలనే తృష్ణ పెరగాలని ప్రతి అంశము గూర్చి ప్రశ్నించే అలవాటును చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సైన్స్ విభాగాలు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి వారికి ప్రిన్సిపాల్ చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పరీసా ఫిర్దోస్, కిరణ్ జక్కల,జిసిబి ప్రసాద్, దొడ్డ నాగప్ప, ఉమర్ షరీఫ్, విజయ్ కుమార్, గురుమూర్తి, దేవదాస్, కోదండరాములు, చంద్రశేఖర్, సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వెళ్లి పింఛను అందించిన
# ఈవోపీఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి

**పెదపూడి మార్చి 01 సూర్య న్యూస్** కాకినాడ జిల్లా, పెదపూడి మండలంలో ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు పింఛన్లు పంపిణీ నిర్వహించారు.పెద్దాడ గ్రామానికి చెందిన వెలుచూరి




వెంకటేశ్వర్లు కాలికి గాయంతో బాధపడుతూ గొల్లలమామిడాడ కు చెందిన రామకృష్ణ నర్సింగ్ హోమ్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జూనియర్ అసిస్టెంట్ భాను తన క్లస్టర్ల పింఛన్లు పంపిణీ ముగించుకున్న తర్వాత పర్యవేక్షణలో ఉన్నటువంటి ఈవోపీ ఆర్డి, ఎంఎస్ఎన్ రెడ్డితో చెప్పగా స్వయంగా ఈవోపీఆర్టి జూనియర్ అసిస్టెంట్ భాను కలిసి గొల్లలమామిడాడ రామకృష్ణ నర్సింగ్ హోమ్ కి వెళ్లి పింఛన్దారుడైన అయిన ఏల్చూరి వెంకటేశ్వరావుని పరామర్శించి, పింఛన్ 4000 రూపాయలు అందజేశారు.దానితో పింఛన్ దారుడి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా పింఛన్దారులు మాట్లాడుతూ వాలంటీర్లు లేకపోతే ఇక పింఛన్ ఇంటికి రాదంటూ గత ప్రభుత్వం భయపెట్టారని అయితే అధికారులే ఎక్కడ ఉంటే అక్కడికి వచ్చి మరి పింఛన్ అందించడం చాలా సంతోషంగా ఉందని ప్రభుత్వ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు.


# చేనేత కార్మికులకు రూ. కోటితో వీవర్స్ శాల ఏర్పాటు

**వివర్స్ కాలనీ మొత్తం 8 సీసీ రోడ్లు వేస్తున్నాం...అర్హులైన వారందరికీ పెన్షన్లు అందిస్తాం**

**రెండు నెలలో తల్లికి వదనం అందిస్తున్నాం...పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**

**ఎమ్మిగనూరు టౌన్ మర్చి01సూర్య న్యూస్** ఎమ్మిగనూరు చేనేత కార్మికులకు రూ. కోటి రూపాయలతో వివర్స్ శాల ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 26వ వార్డులో లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడక్కడ అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక కష్టం ఉన్నప్పటికీ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళకు భావించి సీఎం చంద్రబాబు నాయుడు పాలన కొనసాగిస్తున్నారు అని తెలిపారు. అతి త్వరలోనే పేదలందరికీ టిడిక్కో గృహాలు అందించడం జరుగుతుందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మిగిలిన శాతాన్ని పూర్తి చేస్తామని, వీవర్స్ కాలనీలోని ఉన్న మొత్తం ఎనిమిది లైనులకు సీసీ రోడ్డు ఏర్పాటుకు సిద్ధం





చేశామని తెలిపారు. ఎమ్మిగనూరు ప్రాంతానికి ఉపాధి, తాగడానికి నిల్లు సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు పోతున్నానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల్లో భాగంగా రెండు నెలలో తల్లికి వదనం నగదు ప్రైవేట్, ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందరికీ కూటమి ప్రభుత్వం అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. మరోపక్క అన్నదాత సుఖీభవ 20 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. బీసీల కోసం ఆదరణ పథకం కింద పనిముట్లు ఇచ్చేందుకు కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం 9 సార్లు కరెంట్ చార్జీలు పెంచింది, బడ్జెట్ లో ఎక్కడైనా ఒక్కరూపాయి కూడా కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచలేదని తెలిపారు. వార్డు, వార్డు, పల్లె, పల్లెకు సీసీ రోడ్లు వేస్తున్నామని, గత ఎమ్మెల్యే ప్రజలకు పలకరించిన పాపాన ఎక్కడ లేదని ఆరోపించారు. వేసవిలో దృష్టిలో పెట్టుకొని శివారు ప్రాంతాల్లో మైక్రో ఫిల్టర్, ట్యాంకర్ల ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పార్టీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 02 మార్చి, 2025

### ప్రజల ప్రాణాలు తోడేస్తున్న...

# ఆర్ఎంపీ బెండ్ అప్పారావులు..!

**వైద్యం పేరుతో నిత్యం నిలువుదోపిడి**

**తూతూ మంత్రంగా వైద్యాధికారుల తనిఖీలు**

**బిఎస్పి పార్టీ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు**

**రాయదుర్గం మార్చ్ 01 సూర్య న్యూస్ :** పట్టణం మరియు నియోజకవర్గంలో పుట్టగొడుగుల్లో పుట్టకొస్తున్న ఆర్ఎంపీ వైద్యులు వైద్యం పేరుతో నిత్యం నిలువు దోపిడీలకు పాల్పడుతూ తెలిసి తెలియని వైద్యంతో హైడ్రోస్ యాంటిబయాటిక్ సిలైన్లు ఎక్కించి ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రజల ప్రాణాలను తోడేస్తున్నారని, వైద్యాధికారులు తూతూ మంత్రంగా దాడులు నిర్వహించడం వల్లే బెండ్ అప్పారావులు రెచ్చిపోతున్నారని ఎంబిబిఎస్ ల కంటే మేమే తోపులమని బిల్డప్పులు ఇస్తూ అమాయక ప్రజలను నిత్యం నిలువు దోపిడి చేసిందే కాక ప్రజల ప్రాణాలే తోడేస్తున్నారని రాయదుర్గం పట్టణంలోని గ్యాస్ గోడౌన్ ఏరియా లో కాపురముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ గుండెపోటుతో భర్తను పోగొట్టుకొని ఐదు రోజులు కూడా గడవక ముందే వచ్చిరాని వైద్యం పేరుతో ఆర్.ఎం.పి వైద్యుడి చేతిలో యువకుడి ప్రాణం మర్రిచెట్టులా కూల్చేశారు. ఆ కుటుంబంలోని ఆర్తనాదాలు వింటే ఎవరికైనా కడుపు తరుక్కుపోతుంది. ఈ పాపం ప్రభుత్వ వైద్యాధికారులకే దక్కుతుందని చెప్పొచ్చు. వచ్చిరాని వైద్యంతో అమాయక ప్రజల ప్రాణాలు తోడేస్తున్నా వైద్య అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తే విధంగా వ్యవహరిస్తున్నారని ప్రజల ఆరోపణలు వెల్లువెత్తాయి. మృతుడి కుటుంబానికి సరైన న్యాయం చేసి ఇలాంటి వచ్చి రాని వైద్యం చేస్తున్నటువంటి ఆర్.ఎం.పి బెండ్ అప్పారావు లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మృతుడి కుటుంబానికి అండగా బహుజన సమాజ్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఇకనైనా ఆరోగ్యశాఖ క్షేత్రస్థాయిలో దాడులు జరిపి ప్రజల ప్రాణాలను తోడేస్తున్న ఆర్ఎంపి బెండ్ అప్పారావులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ పార్టీ తాలూకా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మండిపడ్డారు. ఎన్నో ఏళ్లుగా ఎన్నోమార్లు ప్రభుత్వాలు మారినా రాయదుర్గం ప్రజలకు మాత్రం సురక్షితమైన వైద్యం అందని ద్రాక్ష గానే మారిందని చెప్పవచ్చు. రాయదుర్గం నియోజకవర్గం లో సరైన వైద్యం కోసం బళ్ళారి అనంతపురం బెంగళూరు హైదరాబాద్ ఇలాంటి పెద్ద పెద్ద పట్టణాలకు తరలి వెళ్లి రావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, ఈ ప్రాంతం లో జిల్లా కేంద్రానికి దూరంగా ఉండడం వైద్య ఆరోగ్య ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతుందని వీటన్నిటికీ తమకు అనుకూలంగా మార్చుకున్న బెండు అప్పారావులు ఎక్కడపడితే అక్కడ పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి వీధి వీధికి క్లినిక్లు ఏర్పాటు చేసుకొని అమాయక ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారన్నారు. వచ్చిరాని వైద్యంతో స్థిరాయిడ్స్ హైడోస్ యాంటీబయాటిక్ సిలైన్లు ఎక్కించి అమాయక ప్రజల ప్రాణాలు గాలిలో లో కలిసిపోతుంటే సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నేరెత్తే విధంగా చోద్యం చూస్తున్నారన్నారు. ఆరోగ్యం పేరుతో అమాయక ప్రజలను దోచుకుంటున్న దొంగ డాక్టర్ల భరతం పట్టేందుకు లైసెన్సులు రెన్యువల్ చేయించుకుని పరిమితులు దాటి వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలు అనుమతుల్లేని ల్యాబ్స్ అవగాహన లోపంతో స్థిరాయిడ్స్ ఐ డోస్ యాంటీబయోటిక్స్ సిలైన్ల ద్వారా ఎక్కించి ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ అక్రమ ఆర్ఎంపీ బెండ్ అప్పారావులపై క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని వారు కోరారు.

### పెన్షన్ల పంపిణీ చేసిన

# హిందూపురం ఎంపీ పార్థసారథి


**గోరంట్ల మార్చి 01 సూర్య న్యూస్** మండల పరిధిలో గల చౌండూరు వాండ్ల పల్లి లో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లపంపిణీకార్యక్రమంలోహిందూపురం పార్లమెంట్



సభ్యులు బి కె పార్థసారధి పాల్గొన్నారు. అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ రూ.4 వేల పెన్షన్ అందజేయడంలేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ సీఎం చంద్రబాబునాయుడు సాధారణ పెన్షన్లను రూ.3 వేల నుంచి 4 వేలకు, దివ్యాంగుల పెన్షన్లను రూ.3 వేల నుంచి 6 వేలకు, దీర్ఘకాలిక వ్యాధితో బాధపడేవారికి రూ.15 వేల వరకు పెన్షన్లు పెంచారన్నారు. ఒకటో తేదీన ఉదయమే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ఒకటో తేదీ ఆదివారం అయితే, ముందు రోజే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, దేవా నరసింహప్ప, అశ్వర్థ రెడ్డి, డాన్స్ బాలాజీ రాయల్, డాన్స్ నరేంద్ర రాయల్, నీలకంఠ రెడ్డి, వెంకట రంగారెడ్డి, కురుబ మల్లికార్జున, చండూరు రంగప్ప, చందూరి వెంకీ, మని శేఖర్ రెడ్డి మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

**తాళ్ళపూడి మార్చి 01 సూర్య న్యూస్ :** అన్నదానం కన్న రక్త దానం మిన్న అని మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఛైర్మన్ శింహాద్రి జనార్దన్ అన్నారు ఈ మేరకు శుక్రవారం కర



పత్రికలను ఆవిష్కరించారు మానవత, మరియు తాళ్ళ పూడి మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మార్చి 8వ తేదీన మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సొలస దమయంతి సత్యనారాయణ ఆర్య వైశ్య కళ్యాణ మండపం వేదికగా రక్తదాన శిబిరం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని రక్తదాతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అని అన్నారు.

### అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ

# బడ్జెట్ ఉంది

**పింఛన్ల పంపిణీలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**అనంతపురం, మార్చి 01 సూర్య న్యూస్** రాష్ట్ర చరిత్రలో తొలిసా రిగా అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్య తనిస్తూ 3 లక్షల 22వేల కోట్ల రూపాయ లతో బడ్జెట్ ప్రవేశపెట్టారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నియోజకవర్గంలోని రుద్రంపేట పంచాయ తీతో పాటు పలు కాలనీల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పింఛన్లు పంపిణీ చేశారు. ఉదయం నుంచి ఆయన ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్ దారులనడిగి వారి స్పందనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం పింఛన్ల పెంపు పైన చేశారన్నారు. పింఛన్లు అందుకుంటున్న వారిలో సంతోషం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.

### జాతీయ సైన్స్ డే సందర్బంగా లింగాలలో...

# వికసిత్ భారత్ అంశంపై మండలస్థాయి వ్యాసరచన పోటీలు

**లింగాల మార్చి 01సూర్య న్యూస్ :** జాతీయ సైన్స్ డే ని పురస్కరించుకుని, విద్యాశాఖ ఆధ్వర్యంలో లింగాల ఎంఆర్సి కార్యాల యం లో మండల స్థాయి లో "వి క సిత్ భారత్ కోసం, ప్ర పంచ నాయక త్వం కోసం, భార తీయ యు వతకు సా ధికారత కల్పిం చడం" అనే





అంశంపై మండలంలోని ప్రాథమిక, ఉన్న త పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వ హించడం జరిగింది. మండల ంలోని వివిధ పాఠశాలల విద్యా ర్థులు పాల్గొని ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు అనంతరం ఉపాధ్యాయులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన లింగాల జిల్లాపరిషత్ హైస్కూలు ఎనిమిదవ తరగతి విద్యార్థి గౌతమ్, గుణకనపల్లె ప్రాథమిక పాఠశాల నాలుగవ తరగతి విద్యార్థి రెడ్డప్పలను విజేతలు ప్రకటించి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికచేయడం జరిగింది. మండలస్థాయిలో ప్రతిభకనబరచి, జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు మార్చి మూడవ తేదీ కడప నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్లో జరిగే జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలలో పాల్గొంటారని పరీక్షలనిర్వాహకులు టీచర్ రామిరెడ్డి తెలిపారు. మండలస్థాయిలో ప్రతిభ కనబరిచి, విజేతలయిన విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారులు శ్రీనివాసులరెడ్డి, రామకృష్ణయ్య లింగాల హైస్కూలు హెడ్మాస్టర్ ప్రసాద్ తదితరులు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమోహన్, రామిరెడ్డి, రఘునాథరెడ్డి, కృష్ణమూర్తిరెడ్డి, వాసుదేవరెడ్డి, రమణయ్య జగన్మోహన్ రెడ్డి, రాఘవేంద్రమ్మ, ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది సిఆర్పి గంగరాజు, అకౌంటె%శీ%టు మల్లికార్జున్ రెడ్డి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కవినాథ్ తదితరులు పాల్గొన్నారు.

### పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనే ప్రప్రథమంగా

# జర్నలిస్టుల ఆరోగ్య భద్రతా వైద్య పరీక్షలు

**నేడు భవానీ పురంలోని శ్రీ భవానీ ఆసుపత్రిలో జర్నలిస్ట్ మిత్రులకు ఉచిత వైద్య పరీక్షలు**

**విజయవాడ మార్చి 01సూర్య న్యూస్ :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భవానీ పురంలో ఉన్నశ్రీ భవాని హాస్పిటల్ ఆధ్వర్యంలో మార్చి 2 వ అనగా ఆదివారం జర్నలిస్ట్ మిత్రులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నామని మేనేజింగ్ డైరెక్టర్,డాక్టర్ వెనిగళ్ల చంద్ర శేఖర్, చీఫ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దిలీప్ కుమార్ ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. భవానిపురం లో గల శ్రీ భవాని మల్టీ స్పెషాలిటి హస్పటల్ లో ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఈ క్రింద తెలిపిన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు శ్రీభవాని మల్టి స్పెషాలిటీ హస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెనిగళ్ళ చంద్రశేఖర్ మరియు ఛీఫ్ ఆడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దిలీప్ తెలిపారు. బ్లడ్ ఫాస్టింగ్, క్రియాటిన్, పిపిబిఎస్, డాక్టర్ కన్సల్టేషన్,హెచ్ బిఎ 1సి షుగర్ మూడు నెలల పరిక్షలు, ఎక్స్ రే అవసరం అయిన వారికి ఉచితంగా చేయనున్నారు. ఈసీజి,పి ఎఫ్ టి టెస్ట్, (ఊపిరితిత్తుల పరీక్ష), బి ఎమ్ డి,(ఎముకల సాంద్రత పరీక్ష) న్యూరోపతి టెస్ట్ జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు, జర్నలిస్టుల కు పైన పరీక్షల రక్తనమూనాలు సేకరించి ఉచితంగా చేయను న్నారు. ఈ అవకాశాన్ని అవసరమైన ప్రతి జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దిలీప్ కుమార్ పిలుపునిచ్చారు.

## లింగ నిష్పత్తి సమానత్వం చేయడం మనందరి బాధ్యత: సీడీపీఓ శ్రీలత

**పులివెందుల మార్చి 01సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పులివెందుల పట్టణం లోని ఐసీడీస్ సీడీపీఓ శ్రీలత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా




దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు బైక్ ర్యాలీ ద్వారా బేటి బచావో బేటి పడావో అమ్మాయిలను రక్షించండి అమ్మాయిలను చదివించండి అనే నినాదంతో స్థానిక పూల అంగళ్ల సర్కిల్ నుండి పాత బస్టాండు వరకు బైక్ ర్యాలీ నిర్వహించడమైనది. ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశము భ్రూణ హత్యలు నిర్మూలిస్తూ, అమ్మాయిల జననాన్ని స్వాగతిస్తూ, సమానత్వ లింగ నిష్పత్తి ని పెంచడం, తద్వారా దేశ ఆర్థిక అభివృద్ధి సాధించడం జరుగుతుంది అని సీడీపీఓ శ్రీలత పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ రామాంజనేయులు, ఐసీడీస్ సూపర్ వైజర్ లు నాగేశ్వరి, సరిత, మెప్మా ఆర్ పి లు,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

### సజావుగా 95 శాతము పింఛన్లు

# పంపిణీ చేశాం

**: మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**

**ధర్మవరం మార్చి01 సూర్య న్యూస్** ధర్మవరం పట్టణము 40 వార్డులలో వివిధ రకాలైన పింఛన్లను 95 శాతంతో సిబ్బంది అధికారుల ద్వారా పంపిణీ చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పలు వార్డులలో పెన్షన్లు పంపిణీ చేసే వాటిపై ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులు, చేనేత, గీత, ఒంటరి మహిళలు, వితంతువులు తదితర



పెన్షన్ల కు సంబంధించిన 18,067 మందికి పెన్షన్లు రాగా సాయంత్రం ఐదు గంటల వరకు 7 కోట్ల 85 లక్షల 67 వేల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన వాటిని (ఆదివారం సెలవు ఉన్నందున) మూడవ తేదీ లోపల పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ పంపిణీ సజావుగా జరిగిందని, అక్కడక్కడ సిబ్బందికి పెన్షన్ల పంపిణీలో తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎక్కడ కూడా పెన్షన్ పంపిణీలో డబ్బు అడగరాదన్న ఆదేశాలను కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. తదుపరి కొన్ని వార్డుల్లో పింఛన్దారులతో మున్సిపల్ కమిషనర్ నేరుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు అధికారులు ఉదయ్ భాస్కర్ రాయల్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేస్తున్న టిడిపి పట్టణ అధ్యక్షులు

### శ్రీరాములు యాదవ్, మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ





**పెనుకొండ మార్చి 01 సూర్య న్యూస్** పట్టణంలోని బోయపేట వీధిలో ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీరాములు యాదవ్, మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ, స్థానిక నాయకులు, రాము,పోతన్న, మురళి,జనసేన శ్రీదేవి, నంజుండ, చెంద్రాయుడు సోము మరియు,సచివాలయ సిబ్బంది ,స్థానిక నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణ కోసం తమ ప్రాణాలు నడిపించినటువంటి

# అమరవీరులకు ఘన నివాళి

**ధర్మవరం మార్చి 01 సూర్య న్యూస్** పట్టణం లో పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు సి రెడ్డి బూదెప్పమాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం తమ ప్రాణాలను అర్పించినటువంటి అమరవీరులకు జోహార్లు అంటూ కళా జ్యోతి సర్కిల్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి విధంగా బాబు జగ్జీవన్ రాయ్ విగ్రహానికి పూలమాలవేసి అమరవీరులకు జోహార్లు అంటూ జై మాదిగ జై జై మందకృష్ణ మాదిగ అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సి రెడ్డి బూదెప్ప మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాయ్ మనకు రెండు కన్నుల లాంటివారు వీరిద్దరి స్ఫూర్తితో మనకోసం మన జాతి కోసం ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నటువంటి ఏకైక నాయకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మన్య మందకృష్ణ మాదిగ మనకు మూడవ కన్ను ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మన



జాతి కోసం మన వర్గీకరణ కోసం అమరులైన అమరవీరులు చేసినటువంటి త్యాగాలను మనం ఎప్పటికీ మర్చిపోకూడదు వారిని ఈరోజు మనం స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ మాదిగ జాతి చిరకాల కోరిక మన కోరిక నెరవేరాలంటే మనందరం మేకతాటిపై కొచ్చి మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మనం ఎస్సీ వర్గీకరణ సాధించుకునే విధంగా పోరాటం చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు సి రెడ్డి బూదెప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ ధర్మవరం మండలం అధ్యక్షులు సాకే నాగరాజు, ఎన్ నారాయణ, డి సుధాకర్, తాడిమర్రి రామాంజనేయులు, సి లక్ష్మీనారాయణ, పూజారి పెద్దన్న, పి రామకృష్ణ, ఏ నరసింహులు, సాకే నల్లప్ప, పోతుల నాగేపల్లి రామంజి, తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## మాదిగ అమరవీరుల త్యాగాలను

# స్మరించుకుందాం

ఎస్సీ వర్గీకరణ సాధనే ధ్యేయంగా పోరాటాలు కొనసాగిస్తాం

జిల్లా ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ

**రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి01 సూర్య న్యూస్** ఎస్సీ వర్గీకరణ సాధన కోసం పోరాటాల సలిపిస్తూ అమరులైన మాదిగ ముద్దుబిడ్డల వారి త్యాగాలను స్మరించుకుంటూ



వారి ఆశయాల సాధన కోసం కృషి చేస్తూ,ఎస్సీ వర్గీకరణ సాధనే ద్వేయంగా పోరాటాలు కొనసాగిస్తామని జిల్లా ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ పేర్కొన్నారు.శనివారం కర్నూలు జిల్లా, ఆలూరులోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ముత్యాల గాదిలింగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినాన్ని పురస్కరించుకొని విప్లవ జోహార్లను అర్పిస్తూ వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ మాట్లాడుతూ మాదిగల హక్కుల కోసం పోరాటాలు చేస్తూ అసువులు బాసిన మాదిగ ముద్దుబిడ్డల త్యాగఫలం ఎంతో గొప్పదన్నారు.అమరులైన వారి ఆశయాలు ఎప్పటికీ వృధా కాకుండా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ ఎస్సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేంతవరకు పోరాడుతామని ఆయన పిలుపునిచ్చారు.కనుక మాదిగ సోదరులు ఐకమత్యంగా కలిసికట్టుగా ఉండి మన,మన పిల్లల చిరకాల వాంచైన ఎస్సీ వర్గీకరణ సాధించేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు సుధాకర్, ఎంపిటిసి మల్లికార్జున, గంగాధర, ఉచ్చిరంగ,హలహర్వి,చిప్పగిరి మండల అధ్యక్షులు మల్లయ్య, జిఎస్.నెట్టి కంటయ్య, ఉపాధ్యక్షుడు కిషోర్, మహేష్,దేవేంద్ర,శేకన్న,బాబు తదితరులు పాల్గొన్నారు

## మన రక్తదానం మరొకరి ప్రాణదానం : సాకే వెంకటేష్

**ధర్మవరం మార్చి01 సూర్య న్యూస్** పట్టణం చెందిన రజనీ ట్రస్ట్ రక్త బంధం ట్రస్ట్ సభ్యులు ఆకుతోటపల్లెకు చెందిన సాకే వెంకటేష్ సోషల్ మీడియాలో అనంతపురం



గవర్నమెంట్ హాస్పిటల్ లో వెంకటంపల్లి గ్రామానికి చెందిన చిన్నారి పాప జాండీస్ రావడం వలన అత్యవసరంగా రక్తం కావాలని సోషల్ మీడియా ద్వారా సాకే వెంకటేష్ కి తెలిసిన వెంటనే స్పందించి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తన బి పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సాకే వెంకటేష్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉంది ప్రస్తుతం వేసవికాలం దగ్గరలో ఉండడం వలన బ్లడ్ బ్యాంకులో రక్తనీలు చాలా తక్కువ ఉండడం జరిగింది ముఖ్యంగా యువత అందరూ స్వచ్ఛందంగా వెళ్లి బ్లడ్ బ్యాంకు చేయాలని పిలుపునివ్వడం జరిగింది అలాగే నేను కూడా ప్రతి మూడు నెలలకు ఒకసారి తలసేమియా చిన్నారి లు మరియు డయాలసిస్ బాధ్యతలు సోషల్ మీడియా ద్వారా రక్తమవసరం ఉందని తెలిసిన వెంటనే వెళ్లి రక్తదానం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## మల్హూరు గురుకుల బాలుర పాఠశాలకు

# ఆర్వో వాటర్ ప్లాంట్ వితరణ

**హిందూపురం మార్చి01సూర్య న్యూస్** గగన్ మహల్ ట్రస్టు వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు ,ప్రముఖ న్యాయవాది జే ప్రతాప రెడ్డి ఆధ్వర్యంలో జార్జి అలెగ్జాండర్ ఎండి ముత్తూట్



ఫైనాన్స్ కొచ్చిన్ఆర్థిక సహాయం తో కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ తో ఆర్వో వాటర్ ప్లాంట్ ను మలుగురు బాలుర గురుకుల పాఠశాలకు మంజూరు చేసినారు. హిందూపూరం మండలంలో మలగూరు లో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం (బాలురు) 1000 లీటర్స్ ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఆర్వో వాటర్ ప్లాంట్ లను రిబ్బన్ కటింగ్ చేసి జే ప్రతాప రెడ్డి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ రీజినల్ డైరెక్టర్ ఎస్ఎంఎన్ స్వామి, ముత్తుట్ ఫైనాన్స్ మేనేజర్ రమేష్ , ప్రిన్సిపాల్ జి. సుజాత , మరియు వైస్ ప్రిన్సిపాల్ బి.వి రమణ బాబు సూపరిండెంట్ ఎం ఆనంద్. పాఠశాల సిబ్బంది పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## ఆర్ఎంపీ డాక్టర్ చెన్న వీర వైద్యంతో పట్టణంలో యువకుడు మృతి దీనిపై

# విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కోట్రేష్

**రాయదుర్గం మర్చి 01 సూర్య న్యూస్** రాయదుర్గం తాలూకా వ్యాప్తంగా కొంతమంది ఆర్ఎంపీ డాక్టర్లు చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు అనేక వైద్యంలో ఉన్న



రకాలను ప్రయోగిస్తూ మరణాలకు కారణమవుతున్నారు కనేకల్ మండలం ఎర్రగుంట గ్రామంలో ఓ విద్యార్థిని గతంలో మృతి గుమ్మగట్ట మండలం భూపా సముద్రంలో ఓ మహిళ మృతి ఓ వృద్ధుడు కూడా మృతి ఇవి మరవకముందే రాయదుర్గం పట్టణంలో ఓ యువకుడు మృతి అదేవిధంగా. రాయదుర్గం పట్టణం మరియు నియోజకవర్గంలో పుట్టగొడుగుల్ల పుట్టకొస్తున్న ఆర్ఎంపీ వైద్యులు వైద్యం పేరుతో నిత్యం నిలువు దోపిడీలకు పాల్పడుతూ తెలిసి తెలియని వైద్యంతో కడుపునొప్పి అన్నీ వెళ్తే నిద్రమాత్రలతో కలిపి 15 రకాల మాత్రలు ఇచ్చి ఉదయాన్నే వాడినవి సాయంత్రం వాడకుండా సాయంత్రం వాడినవి మరుసటి రోజు వాడకుండా వచ్చిన ప్రతిరోజు కొత్త మాత్రలు వ్రాయడం. హైడ్రోస్ యాంటిబయాటిక్ సిలైన్లు ఎక్కించి ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రజల ప్రాణాలను తోడేస్తున్నారు. అమాయక ప్రజలను నిత్యం నిలువు దోపిడి చేసిందే కాక ప్రజల ప్రాణాలతో చలగటం ఆడుతున్నారు.రాయదుర్గం పట్టణంలోని గ్యాస్ గోడౌన్ ఏరియా లో కాపురముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ గుండెపోటుతో భర్తను పోగొట్టుకొని ఐదు రోజులు కూడా గడవక ముందే వచ్చిరాని వైద్యం పేరుతో ఆర్.ఎం.పి వైద్యుడు యువకుడి ప్రాణన్ని తీసేశారు. వచ్చిరాని వైద్యంతో అమాయక ప్రజల ప్రాణాలు మింగేస్తున్నారు. వైద్య అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తే విధంగా వ్యవహరిస్తున్నారు మృతుడి కుటుంబానికి సరైన న్యాయం చేసి ఇలాంటి వచ్చి రాని వైద్యం చేస్తున్నటువంటి ఆర్.ఎం.పి డాక్టర్లలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాయదుర్గం తాలుక కోశాధికారి నవీన్ నాయకులు యోగేంద్ర తరుణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ మృతివీరుల ఆశయాలు సాధిస్తాం

గుంతకల్లో మాదిగ మృతి వీరులకు జోహార్ల సభ

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ , సీనియర్ నేత చెరువు నాగరాజు

**రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 01 సూర్య న్యూస్** ఏబిసిడి వర్గీకరణ సాధన కోసం మాదిగ మృతి వీరుల ఆశయాలను సాధిస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాసు మాదిగ, సీనియర్ నేత చెరువు నాగరాజు మాదిగ పేర్కొన్నారు. శనివారం అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని, అంబేద్కర్ నగర్ సర్కిల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయ భవన్ ముందు ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత ఎంఎస్పీ నాయకులు చెరువు నాగరాజు మాదిగ గారి ఆధ్వర్యంలో మాదిగ మృతువీరులకు నివాళులు జోహార్లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ నేత చెరువు నాగరాజు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఉమ్మడి రాష్ట్రంలో ఉండబడిన మాదిగలు చాలామంది వర్గీకరణ కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్నారని ప్రాణ త్యాగాలు చేశారని వారి త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ వారికి నిజమైన నివాళి అర్పించాలని తెలియజేశారు.మాదిగ మృతువీరులకు జోహార్లు తెలియజేశారు. మాదిగ దండోరా



ఉద్యమం 1994 జులై 7న ఈదు ముడి గ్రామంలో ఆవిర్భవించి ఈరోజు ఇండియా అత్యున్నత న్యాయస్థానం గౌరవ సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణ సాధన కోసం చేసిన పోరాట ఫలితమే ఆగస్టు ఒకటి 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడం జరిగిందన్నారు ఈ తీర్పును స్వాగతిస్తూ రాష్ట్రంలో ఏబిసిడి సాధన కోసం వన్ మెన్ కమిషన్ ఏర్పడడం జరిగింది వన్ మాన్ కమిషన్ నివేదిక ఆధారంగా త్వరలో ఏ బి సి డి సాధించుకోవడం జరుగుతుందని సభలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మాదిగ దండోరా రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ ,ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యదర్శి మాదిగ దండోరా సీనియర్ నాయకులు జింకల తిమ్మయ్య మాదిగ , ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యదర్శి జిన్నే మస్తాన్,కే నారాయణ మాదిగ , బీసీ నాయకులు చెన్నయ్య మాదిగ, ఎంఆర్పిఎస్ మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ , గుంతకల్ టౌన్ యువసేన నాయకులు రవికుమార్ మాదిగ ,చెరువు సూరి మాదిగ ,చెరువు అఖిల్ మాదిగ , రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు. జోహార్ మాదిగ మృతి వీరులకు జోహార్లు సాధిస్తాం మాదిగ అమరవీరుల ఆశయాలను సాధిస్తాం సాధిస్తాం జై మాదిగ జై జై మాదిగ వర్ధిల్లాలి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వర్ధిల్లాలి మాదిగ పెద్దల పెద్దరికం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

# తప్పనిసరిగా వేయించాలి

-డా.ఎస్.ఉమామహేశ్వర రెడ్డి

**రావులపాలెం మార్చి0 1సూర్య న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గంలో మండల వారీగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు



రావులపాలెం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.ఎస్.ఉమా మహేశ్వర రెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావులపాలెం, ఆత్రేయపురం రెండు మండలాలలో పశువైద్య సిబ్బంది 16 టీములుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అలాగే నాలుగు నెలలు నిండిన ప్రతి పశువుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. నాలుగు నెలలు దాటి ఎనిమిది నెలలు లోపు ఆడ దూడలకు బ్రుసుల్లోసిస్ టీకాలు కూడా వేయనున్నట్లు తెలిపారు.తద్వారా గాలికుంటు వ్యాధి బారిన పడకుండా రైతులు తమ పశువులను కాపాడుకోవాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డా.ఎస్.ఉమామహేశ్వర రెడ్డి తెలిపారు.

## పుట్టపర్తి ఆర్డిఓ భూ సమస్యల పై విచారణ



**గోరంట్ల మార్చి 01 సూర్య న్యూస్** మండలరైతులకు సంభందించిన భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఆర్డీఓ కోర్టుకు వెళ్లారు,దీంతో 16 కేసులు వుండటంతో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ గోరంట్ల పట్టణం లోని తహసిల్దార్ కార్యాలయంలో రైతులను పిలిపించి భూ రికార్డులనుపరిశీలించి,విచారణ చేపట్టారు,రైతులు భూములకు సంబంధించిన రికార్డులు తీసుకొని రావాలనిసూచించారు,అనంతరం కార్యాలయం లోని రికార్డులు తనిఖీ చేశారు.

## మీ త్యాగాలను ఎన్నటికీ మరువము

**పామిడి మార్చి01 సూర్య న్యూస్** పట్టణము నందు అంబేద్కర్ సర్కిల్ నందు జాతి కోసం ప్రాణాలర్పించిన వారికోసం శనివారం మాదిగ అమరవీరుల సంస్కరణ సభ ఏర్పాటు



చేశారు అనంతరం అనంతరం పలువురు మాట్లాడుతూ మీ ఆశనే సాధన కోసం మాదిగ మందకృష్ణ వారి సారథంలో మీ ఆశయాలు దారిలో శ్రమిస్తూ భవిష్యత్తు తరాలకు త్యాగాలను చరిత్రగా అందించడమే గాక మన కోసం మన బిడ్డలు మన జాతి కోసం మనం కష్టపడే వారు రాబోయే రోజుల్లో కూడా ఎప్పటికీ వారు త్యాగాలను మరువబోము మేమందరం ఈరోజు కలిసికట్టుగా ఐక్యతతో ఉండటానికి ముఖ్య కారకులు మీరే అన్నారు అందుకోసమే కలిసి ఉంటే కలదు సుఖమనే విధంగా మనమందరం కలిసికట్టుగా ఉండే దానికి ఈ సంస్కరణ సభ ఏర్పాటు చేశామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకుడు కుమార్ స్వామి కొట్టాల సూర్యనారాయణ నల్లప్ప ఎద్దులపల్లి శివ మునుగల వెంకటేష్ బాలరాజు ఎం ఆంజనేయులు రామాంజనేయులు కత్రిమల తాతయ్య గజిరంపల్లి బద్రీనాథ్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణాహుతితో ముసిన...

# బ్రహ్మోత్సవాలు

**మహానంది మార్చి 01సూర్య న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సవాహి నిన్నక దీక్షతో ఫిబ్రవరి 24 తేదీ నుంచి నిర్వహించిన మహానందీశ్వరుని మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు యాగాలకు శనివారం ఉదయం పూర్ణాహుతి నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో యాగశాలలో వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతిరాం బట్, ఉత్సవ ముగింపు క్రతువులకు శాస్త్రక్తంగా జరిపారు. నారికేలాలు, పలు సుగంధ ద్రవ్యాలు, ముత్యము పగడము నూతన వస్త్రాల వంటివి పూజా ద్రవాయులను హోమగుండంలోకి ఆహుతిగా సమర్పించారు. చండీశ్వరునికి రుద్రకోనేరులో ఆగమ శాసనబద్ధంగా స్నానాధికాలు






జరిపించారు. చివరగా త్రిశూల స్నానం నిర్వహించారు. ఉత్సవాల ముగింపు చూచికంగా ధ్వజ పతాకవరోహణ చేశారు. స్వామివారికి అలంకార మండపంలో నాగవల్లి కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం నంది తీర్థంలోని రుద్రగుండంలో దీపోత్సవం వైభవంగా జరిపారు. త్రిపోత్సవం దాతలుగా అవ్వరు సరస్వతి, అవ్వారు గౌరీనాథ్ దంపతులు తెప్పోత్సవం దాతలుగా ఉన్నారు. దాతలకు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి సన్మానం చేశారు. వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, శశిధర్ రెడ్డి, సుబ్బారెడ్డి, లక్ష్మయ్య దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ...

# మహిళా దినోత్సవ వేడుకలు

మార్చి 1 నుండి 7 వరకు జిల్లాలో మహిళా సాధికారిత వారోత్సవాలు

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 01సూర్య న్యూస్:** విద్యార్థినులకు మహిళల భద్రత పట్ల, పోలీసు విధుల పట్ల అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ కార్యాలయం మరియు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల లో 'ఓపెన్ హౌస్' నిర్వహించడం జరిగింది.ఈ వారోత్సవాల్లో భాగంగా మెడికల్ క్యాంపులు, వ్యాస రచన, వక్తృత్వ, చిత్ర లేఖనం పోటీలు, ఓపెన్ హౌస్, ర్యాలీ లు నిర్వహిస్తామన్న తూర్పుగోదావరి జిల్లా పోలీసు యంత్రాంగం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ స్కూళ్ల నుంచి పెద్ద ఎత్తున పిల్లలు హాజరైనారు.






# 10 సంవత్సరాలుగా త్రాగునీరు లేదు

ఇప్పటికైనా కనికరించండి మహాప్రభు ...ఎంపీడీవోను వేడుకున్న ఎస్సీ కాలనీ మహిళలు

**రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 01 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా, చిప్పగిరి మండల కేంద్రమైన ఎస్సీ కాలనీ, కొండా గిరి కాలనీలో 10 సంవత్సరాలగా త్రాగే మంచినీరు లేదని, ఇప్పటికైనా కనికరించి త్రాగునీరు ఇవ్వండి మహా ప్రభు అంటూ ఆ కాలనీవాసులు మహిళలు పెద్ద ఎత్తున చిప్పగిరి ఎంపీడీవో అల్లా బకాష్ ను కోరారు. శనివారం ఎస్సీ కాలనీ, కొండా గిరి, మహిళలు తిక్క స్వామి ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయాన్ని చేరుకొని వినతి పత్రం అందించి త్రాగలేరు విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల కేంద్రమైన చిప్పగిరి లో ఎస్సీ కాలనీ కొండగిరి వైపు పది సంవత్సరాలకు పైగా త్రాగునీరు రావడంలేదని, తమకు దేచెరువు ఉప్పు నీరే గతి అని, ఆందోళన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. చిప్పగిరి ఆంజనేయస్వామి హనుమంతరాయన గుడి దగ్గర నుండి వాల్ ఏర్పాటు చేసి



తమ కాలనీలకు నీళ్లు వదిలితే మంచినీరు వస్తాయని అధికారులు దయా కనికరం ఉంచి త్రాగు నీరు విడుదల చేయాలని కోరారు. దీంతో స్పందించిన అలా బకాస్ ఆర్డబ్ల్యూ ఎస్ జె ఈ తో మాట్లాడి ప్రత్యేకమైన వాళ్లను ఏర్పాటు చేయించి త్రాగునీరు కచ్చితంగా వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఎస్సీ కాలనీవాసులు కొందరు మాట్లాడుతూ, నీటి సమస్య తాండవం ఆడుతుందని వాళ్ల ఏర్పాటుకు కాలనీవాసులంతా చందాల రూపంలో వేసుకొని సహకరిస్తామని ఎంపీడీవోకు తెలియజేశారు. కచ్చితంగా వాళ్ళు ఏర్పాటు చేసి త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీడీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాల సత్తన్న, తిక్క స్వామి, గోవిందరాజులు, మహిళలు తదితర లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య



# సామాజిక స్ఫూర్తి కెరటం శివలీల

**ఆమె సేవా కార్యక్రమాలకు ప్రముఖుల మన్ననలు**

**న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ**

**రంజాన్ కిట్ల పంపిణీ అభినందనీయం : ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్**

**నల్లగొండ మార్చి 01సూర్య న్యూస్** జిల్లాలో కనగల్లు మండలంలోని కనగల్లు గ్రామానికి చెందిన రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషియనర్ (ఆర్ఎంపీ),న్యూ కంబాల శివలీల ఫౌండేషన్



వ్యవస్థాపకురాలు కంబాల శివలీల సామాజిక స్ఫూర్తి కెరటమని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ అభివర్ణించారు. ఆమె నిర్వర్తిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రముఖుల మన్ననలను పొందుతున్నాయని అన్నారు. న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు. ఆదివారం నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానుంది. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టనున్న ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కోట్లు పంపిణీ చేస్తున్న కంబాల శివలీలకు హార్థిక ధన్యవాదములు తెలిపారు. రంజాన్ కోట్ల పంపిణీ కార్యక్రమ నిర్వహణ కోసం కంబాల శివలీల తో పాటు సహకారం అందజేసిన దాసోజు కృష్ణమా చారి- ఆర్ఎంపీ, డాక్టర్ సిహెచ్ లక్ష్మీబాయి, బండమీది పరమేశ్వరి, బాల మాధవి అభినందనీయులని, సామాజిక స్ఫూర్తి ప్రదాతలని కొనియాడారు. కాగా, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఈసీ మెంబర్ గా వ్యహరిస్తున్న కంబాల శివలీల...కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో అనేక కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రక్తదానం శిబిరాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. నల్లగొండ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేశారు. ఎముకలు కొరికే చలి కాలంలో దుప్పట్లు పంపిణీ, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మండుటెండల్లో మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారు. ఆమె సేవా కార్యక్రమాలను గుర్తించిన పలు సంస్థలు ఆమెను గద్దర్ అవార్డు, సుభాష్ చంద్రబోస్, అనంత వైద్య రత్న, విశ్వశాంతి పురస్కారం (స్వర్ణ పతకం), అబ్దుల్ కలాం, సర్దార్ వల్లభభాయ్ పటేల్, పుడమి రత్న, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, సామాజిక సేవా రత్న, మదర్ థెరిస్సా అవార్డు గ్రహీత, ఉత్తమ మహిళ, ఆదర్శ మహిళా, స్త్రీ శక్తి, సరోజినీ నాయుడు, సావిత్రి బాయ్ ఫూలే వంటి 100కు పైగా పురస్కారాలతో సత్కరించాయని అన్నారు. కంబాల శివలీలను మహిళామణులు ఆదర్శంగా తీసుకోవాలని హమీద్ షేక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రఫీ,వహీద్, రాజేందర్, న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మార్చి 01 సూర్య న్యూస్** ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వారం








రోజులపాటు మహిళా సాధికారతపై అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, అడిషనల్ ఎస్పీ మంద జావలి ఆల్ఫెన్స్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి, జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు ఆడబిడ్డ పుట్టగానే బిడ్డను అభినందిస్తూ బిడ్డ పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. అలాగే గతంలో మహిళలు సాధించిన విజయాలను గుర్తుకు తెచ్చుకుంటూ స్మరించుకోవాలన్నారు. సమాజంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలను గుర్తించి సంబంధిత మహిళలకు చేయూతనందించి స్వశక్తితో ఎదిగేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్త్రీ పారిశ్రామికవేత్తగా రాణిస్తే వేలాది మంది మహిళలను భాగస్వామ్యం చేయడమే కాకుండా సంబంధిత మహిళలు ఆర్థికంగా నిలుదొక్కునేటట్లు చేయొచ్చని కలెక్టర్ తెలిపారు. స్త్రీ పురుష తారతమ్యం లేకుండా పిల్లలను మంచిగా చదివించి ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్ది సమాజాన్ని ముందుకు నడిపించే స్థాయికి తీసుకురావాలన్న ఆలోచన తల్లిదండ్రుల్లో ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి సాధించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతోందన్నారు. అంతకుముందు ఇండోర్ స్టేడియంలో మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. అడిషనల్ ఎస్పీ మంద జావలి ఆల్ఫెన్స్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, సమాజంలో తమకంటూ ఓ ప్రత్యేకత, హోదాను, గుర్తింపును తెచ్చుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి సిపిఓ వేణుగోపాల్ భూగర్భ జల శాఖ డిడి రఘురాం, ఆర్టీసీ ఆర్ఎం రజియా సుల్తానా, సాంఘిక సంక్షేమ శాఖ డిడి చింతామణి, పశుసంవర్ధక అధికారి గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో సంతోషం నింపే బడ్జెట్

**35 రూపాయలతో ప్రారంభమైన పెన్షన్ల పథకాన్ని ఏకంగా 4 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే**

**గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచాలనే లక్ష్యంతో గ్రామీణాభివృద్ధి 18,848 కోట్లు**

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసమే 27 వేల 518 కోట్ల రూపాయలు- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**కోడవలూరు మార్చి 01 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తుందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి చేసేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి కొడవలూరు మండలం రెడ్డిపాళెం గ్రామంలో ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. పుష్ప గుచ్ఛాలు శాలువాలతో సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు. సచివాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఇంటింటికెళ్లి పెన్షన్లు అందచేశారు. ప్రజల యోగ క్షేమాలను విచారిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం విస్మరించిన గ్రామాభివృద్ధి టిడిపి అధికారంలోనికి వచ్చాక గాడిలో పడిందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నిక అయ్యాక రెడ్డిపాళెం గ్రామంలో ఎన్నికల సందర్భంగా యిచ్చిన హామీ తాలూకు తాగునీటి సమస్యను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. రెడ్డిపాళెం నుంచి అటు చెర్లోపాళెం, వేగూరు, మోడేగుంట, ముదివర్తి గ్రామాలకు వెళ్ళే మార్గ మధ్యలో తెగిపోయి వున్న బ్రిడ్జ్ ను సాధ్యమైనంత త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. ఆధార్ కార్డులు లేని కారణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్న గిరిజనుల కోసం స్పెషల్ ఆధార్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ఎస్టీలకు నివాస స్థలాలతో పాటు పక్కా ఇళ్ళు నిర్మించి






ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. 35 రూపాయలతో ప్రారంభమైన పెన్షన్ల పథకాన్ని ఏకంగా 4 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేనన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో వున్నా%ొ%సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి ఆటంకం జరగలేదన్నారు. రానున్న మే నెలలో చదువుకున్న తల్లికి వందనం పథకంలో భాగంగా చదువుకుంటున్న ప్రతి బిడ్డకు సంబంధించి తల్లుల ఖాతాలో 15 వేలు జమ అవుతాయన్నారు. ఐదేళ్లకు సరిపడా సంక్షేమం మరియు అభివృద్ధికి పునాదులు వేసుకుంటూ%ొ%ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామీ అమలు చేసే దిశగా కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కొనియాడారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రతిరోజూ , ప్రతిగంటా, ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసం ఆలోచించే ముఖ్యమంత్రి ఈ దేశంలో ఎవరైనా వున్నారంటే అది ఒక్క చంద్రబాబు నాయుడు నన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి . ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్బారావు, టిడిపి నాయకులు వెంకట రమణారెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, వినీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ బడ్జెట్ పై కాంగ్రెస్ పార్టీ... సీనియర్ నాయకులు బాలేపల్లి సెటైర్

**రాజమహేంద్రవరం సిటీ మార్చి 01 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిసిసి



మెంబర్ బాలేపల్లి మురళీధర్‌లి విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీలకు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేస్తున్న పనులకు పొంతన లేదన్నారు. ఇదే విషయం నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ తేట తెల్లం చేసిందని విమర్శించారు. ఓట్ల కోసం అమలు సాధ్యం కానీ హామీలు గుప్పించి చేతులెత్తేసామని చెప్పలేక సంక్షేమ పథకాల నిధులకు కోతలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగాల మాట ఉత్తి మాటేనన్నారు. బౌండరీ దాటని అంకెలతో సూపర్ సిక్స్ కొడతామంటే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి, తల్లికి వందనం, రైతుకు సాయం చేసేందుకు సరిపడా నిధులు కేటాయించలేని విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. కచ్చితంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల విషయమై ఇచ్చిన హామీలను నెరవేర్చే అవకాశాలు కనిపించడం లేదన్నారు. కాంగ్రెస్ పాలనలోని రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలతో ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పాలన ప్రజలు గుర్తుచేసుకుంటున్నారని అన్నారు.

## మంగళకర జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు.**

**పుట్టపర్తి మార్చి 01సూర్య న్యూస్** పుట్టపర్తి రూరల్ పరిధిలోని మంగళకర జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జూనియర్



కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రానికి ఆయన చేరుకుని భద్రతా ఏర్పాట్లను పరిశీలిం చారు. పరీక్ష కేంద్రంలోని వివిధ గదులలో కలియ తిరిగారు. ఆ కేంద్రంలో 484 మంది విద్యార్థులను కేటాయించగా, హాజరు, గైర్హాజర్ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. 459 మంది విద్యార్థులు హాజరుకాగా, 25 మంది గైర్హాజరైనట్లు ప్రధాన ఆచార్యులు ఆయన దృష్టికి తెచ్చారు. జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో మాట్లాడారు.శ్రీ సత్య సాయి జిల్లా నందు ఈరోజు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈరోజు ప్రథమ సంవత్సర విద్యార్థులకు జరిగిన పరీక్షలో జనరల్ విద్యార్థులలో 11843 మంది విద్యార్థులకు 11460 మంది విద్యార్థులు హాజరు అయ్యారు.383 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు.ఒకేషనల్ విద్యార్థులలో 1580 మంది విద్యార్థులకు గాను 1484 పంది విద్యార్థులు హాజరు అయ్యారు.96 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు అని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ రఘునాథరెడ్డి గారు తెలియజేశారు. ఈ పరీక్షలను జిల్లా పరీక్షల స్పెషల్ ఆఫీసర్ శ్రీ చెన్నకేశవ ప్రసాద్, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు శ్రీ సురేష్ బాబు, శ్రీ రామరాజు, శ్రీ శ్రీనివాసరెడ్డి మరియు డిస్ట్రిక్ట్ బల్క్ ఇన్చార్జి శ్రీ వెంకటేశ్వర ప్రసాద్ గార్లు పరివేక్షించారు. మంగళకర జూనియర్ కళాశాలలో ఎం రమేష్ చీఫ్ సూపర్డెంట్, డివో మంజునాథ, జయ చంద్ర రెడ్డి అసిస్టెంట్ ఎగ్జామినేర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాల్లో వాటర్ పంపిణీ

**: రాయలసీమ శకుంతల**

**కర్నూలు మార్చి 01సూర్య న్యూస్** అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాల సందర్భంగా శనివారం కర్నూలు డీఎస్పీ , ఐసిడిఎస్ పిడి ,డిసిపిఓ ,వన్ స్టాప్ సెంటర్ వాళ్లు, ఎన్జీవోలు,






మెప్మా ప్రతినిధులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శకుంతల రాయలసీమ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాలలో ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలోనూ ముందుండాలని అన్నరు. మహిళలు తమ శక్తి సామర్థ్యాలతో చాలామంది వారి వారి స్వశక్తితో అభివృద్ధి చెందుతున్నారు.ఇంకా చాలామంది బయటకు రావాలంటేనే భయపడు తున్నారు. ఈ వారోత్సవాలలో మహిళలకు,అమ్మాయిలకు అవగాహన కల్పించాలన్నారు. బాలికను బతకనిద్దాం చదవనిద్దాం రేపటి మహిళగా అభివృద్ధి చెందనిద్దామన్నారు.కర్తవ్యం లో మహిళా ప్రాధాన్యం, దేశ అభివృద్ధికి ప్రభావం. మహిళలను గౌరవిద్దాం. మహిళల శక్తికి తొలి అడుగు, సభలలో ఉద్యోగ కొలువు, అవనిలో సగభాగం మహిళలే అనే నినాదాలు చేస్తూ ర్యాలీని కలెక్టర్ ఆఫీస్ నుండి గౌరీ గోపాల్ సర్కిల్ వరకు కొనసాగించడం జరిగింది. మా రాయలసీమ మహిళా సంఘ తరపునుండి అందరికీ వాటర్ ప్యాకెట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు, మెప్మా అధికారులు,ఎన్జీవో ప్రతినిధులు, ఆర్ పి లు, స్కూల్ అమ్మాయిలు పాల్గొనడం జరిగింది.

## మునిసిపల్ ఛైర్మెన్ దృష్టికి తీసుకెళ్లిన వార్డు సమస్యలు

**హిందూపురం మార్చి 01సూర్య న్యూస్**

స్థానిక పురపాలక సంఘం పరిధిలో 4 వ వార్డు చైతన్య నగర్ నందు మునిసిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ కుమార్ వార్డు పర్యటనలో భాగంగా శనివారం రోడ్లు, కాలువలు, శానిటేషన్, స్ట్రీట్ లైటింగ్, నీటి సమస్యల గురించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియ చేశారు.అనంతరం డ్రైనేజ్ లో ఉన్న సిల్ట్ వలన డ్రైనేజ్ వాటర్ నిలిచిపోవడం వలన ప్రజలు ఇబ్బంది పడుతుండటంతో వెంటనే ఆ డ్రైనేజ్ లోని సిల్ట్ ను తొలగించి కాలువ నీళ్ళు పోయే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు వెంకటరమణ, అశోక్, నవీన్, సచివాలయం సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులందరు... సద్వినియోగం చేసుకోవాలి

**బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్నదొర**

**తూర్పుగోదావరి /గోకవరం మర్చి 01సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులందరు సద్వినియోగం చేసుకోవాలని, గోకవరం మండలం బీజేపీ అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర అన్నారు. శనివారం మండలంలోని ఠాకూర్ పాలెం గ్రామంలోని గ్రామ ప్రజలంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు గురించి, లోన్స్, ఆయుష్మాన్ భారత్, ఎన్ఆర్జీఎస్ నిధులతో గోకవరం మండలంలో వేసిన రోడ్లు గురించి, స్వచ్ఛ భారత్ పలు పథకాలు గురించి వివరించారు. అర్హత కలిగిన లబ్ధిదారులు పథకాలకు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలని





తెలిపారు. అలాగే భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో మనం దేశం ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నది, ప్రజలకు కూలంకుశంగా వివరించారు. అదేవిధంగా రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పేద ప్రజలకు,బడుగు బలహీన వర్గాలకు చేస్తున్న విశేషమైన సేవలు గురించి, మహిళల్లో హైందవ చైతన్యం తీసు కురావాలనే సంకల్పంతో బంగారు వరలక్ష్మి కానుక, ఉచితంగా పట్టుచీరలు పంపిణీ, వంటి ఎన్నో కార్య క్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు దాసరి ధర్మరాజు, కంబాల త్రిమూర్తులు, శేషు, అరిసపు సూరిబాబు, బీజేపీ కార్యకర్తలు, రామసేన సభ్యులు పాల్గొన్నారు.